నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 09 ఫిబ్రవరి 2026
పేజీలు 14




# కళ్యాణ మంటపాలు



కళ్యాణ మండపాల
నిర్బంధ దోపిడీ.. కనిష్ట ధరలు..

- ఫంక్షన్ హాల్ రూ. 80,000
- ఫ్లవర్ డెకరేషన్ రూ.1,50,000
- లైటింగ్ రూ.1,00,000
- బ్యాండ్ మేళం రూ.40,000
- సప్లయర్స్ రూ.60,000
- విద్యుత్ యూనిట్ రూ.18, ఏసీకి రూ.25
- ఐదు గదులు ఉచితం.. ఆపై ప్రతి గదికి రూ. 2,500 అదనం

పేద మధ్యతరగతికి
వివాహాలు పెనుబారాలు..
పెళ్లిళ్ల పేరిట యదేచ్ఛ దోపిడీకి
పాల్పడుతున్న ఫంక్షన్ హాల్స్
లైటింగ్.. ఫ్లవర్ డెకరేషన్.. సప్లయర్స్..
బ్యాండ్.. క్యాటరింగ్.. మావద్దె
తీసుకోవాలని హుకుం..
విద్యుత్ యూనిట్ కు
రూ. 18 ఏసీ కి మరింత ప్రియం...
హాలుకు మాత్రమే బిల్లు..
మిగిలినదంతా జీరో బిజినెస్..
జీఎస్టీ అధికారులు ఏం చేస్తున్నారు..?
రెవెన్యూ.. మునిసిపల్
అధికారులు కట్టడి చేసేరా..?
నిర్బంధ ఆడంబరాలకు
అప్పుల పాలవుతున్న పేద
మధ్యతరగతి కుటుంబాలు...
కలెక్టర్ సార్ ఆడపిల్లల
తల్లిదండ్రులకు
అండగా నిలవాలి..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం జిల్లా కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం కూడా ఇందుకు మినహాయింపు కాదు. వాస్తవానికి ఈ కళ్యాణమండపం స్థలం దాతలు శ్రీవారికి విరాళంగా ఇచ్చారు. పేదలు తక్కువ ఖర్చుతో వివాహం చేసుకోవాలన్నది ఆ దాత ప్రధాన ఉద్దేశం. అయితే టీటీడీ వారు ఈ కళ్యాణ మండపం నిర్వహణను లీజ్ కు ఇవ్వడంతో వారు కూడా లైటింగ్ ఫ్లవర్ డెకరేషన్ క్యాటరింగ్ బ్యాండ్ మేళం సప్లయర్స్ అంటూ నిర్బంధ దోపిడీకి పాల్పడడం గ్రహనీయం.

**టిటిడి కళ్యాణ మండపం కూడా ఇందుకు మినహాయింపు కాదు..**



04



# వేడుకగా ఏటి గంగమ్మ తిరునాళ్లు

08

మాఘ మాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకుని వేలాదిగా భక్తులు తరలివచ్చి పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తరించారు. మండల పరిధిలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపాన పెన్నా నదిలో ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లు వేడుకగా నిర్వహించారు.

"గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిలచిపోయిన టిడ్కో గృహాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం సమాయత్తం అయింది. శ్రీ సత్యసాయి జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో దాదాపు 41 76 గృహ నిర్మాణాలు అరకొరగా జరిగి నిలిచిపోయాయి. ఏడు సంవత్సరాల క్రితం అసంపూర్తిగా నిలిచిపోయిన నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో సంబంధిత అధికారులు కసరత్తు చేపట్టారు."

# టిడ్కో గృహ నిర్మాణాల్లో ఎట్టకేలకు కదలిక..


**జూన్‌లోగా పూర్తి చేయడానికి కసరత్తు చేపట్టిన అధికారులు..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం, కదిరి మున్సిపాలిటీల పరిధిలో 4176 మంది లబ్ధిదారులకు గతంలో నిర్మాణాలు చేపట్టారు. ధర్మవరం మున్సిపాలిటీలో 1440, పుట్టపర్తి లో 432, హిందూపురంలో 1200, కదిరిలో 1104 నిర్మాణాలు అరకొరగా జరిగి నిలిచిపోయాయి. వీటిలో ఎక్కువ భాగం టాప్ లెవల్ దాకా పూర్తికాగా, మరికొన్ని గోడలకే పరిమితమయ్యాయి. ఈ ఏడాది జూన్ లోగా జిల్లాలోని అన్ని గృహాల నిర్మాణాలను పూర్తి చేసి జూలై లేదా ఆగస్టులో

02



పుట్టపర్తి సమీపంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలు..



కుటుంబసభ్యులతో కలిసి దశభుజ గణపతి ఆలయంలో పూజల చేస్తున్న ఆర్టీఐ కమీషనర్

# దశభుజ గణపతిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత గాజుల ఆదెన్న రాయదుర్గం లో తొలిసారిగా పర్యటించారు. పట్టణంలోని ఆత్మకూరు వీధిలో వెలిసిన దశభుజ మహాగణపతి ఆలయంలో ఆదివారం ఆయన కుటుంబసభ్యులు, బంధు మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ప్రసన్న వేంకటరమణ స్వామి దేవాలయంలో కూడా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ నరసింహారెడ్డి, అర్చకులు కృష్ణబట్టార్ ఆయన కు స్వాగతం పలికారు. తదనంతరం మార్మెమ్మ గుడి ఏరియాలో ఉన్న తన చెల్లెలు లక్ష్మీదేవి భర్త (బావ) రాచేపల్లి శ్రీనివాసులకు ఇటీవల సర్వైకల్ డిస్క్ శస్త్ర చికిత్స చేయించుకోవడంతో ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్యుల సూచనలను తు.చ. తప్పకుండా పాటించాలని సూచించారు. అనంతరం డి. హీరేహాళ్ మండలం మురడి లో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఆయనను స్థానిక సామాజిక కార్యకర్తలు, బంధు మిత్రులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు.

మిగతా 04

## హోలీ పండుగకై దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ప్రత్యేక రైళ్లు..




గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దేశవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని భారతీయ రైల్వే దాదాపు వెయ్యికి పైగా ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. గత ఏడాది హోలీ పండుగను పురస్కరించుకుని రైల్వే శాఖ మొత్తం 1,144 ప్రత్యేక రైలు సర్వీసులను నడుపగా, ఈఏడాది హోలీ పండుగకై వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం ఇప్పటి వరకు 1,249 ప్రత్యేక రైలు సర్వీసులను నడిపేందుకు ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రయాణీకుల డిమాండ్ ను బట్టి వీటి సంఖ్య 1,500 రైళ్ళకు చేరవచ్చునని రైల్వేవర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ నుండి 160, వెస్టర్న్ రైల్వే-231, సెంట్రల్ రైల్వే-209,ఈస్టర్న్ రైల్వే- 285,నార్దర్న్ రైల్వే-108, నార్త్ వెస్టర్న్ రైల్వే-71, నార్త్ సెంట్రల్ రైల్వే-66,నార్త ఈస్టర్న్ రైల్వే-62, ఈస్ట్ కోస్ట్ రైల్వే-62, సౌత్ వెస్టర్న్ రైల్వే-47, వెస్ట్ సెంట్రల్ రైల్వే-43, సదరన్ రైల్వే-39, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-15, కొంకణ్ రైల్వే-09, నార్త్ ఫ్రంటైర్ రైల్వే-02 చొప్పున ఇప్పటి వరకు మొత్తం 1,249 రైలు సర్వీసులను విశాఖపట్నం, హైదరాబాద్,బెంగళూరు, హజ్రత్ నిజామోద్దీన్, లక్నో, షాలిమార్,పాట్నా,ఛాప్రా, రాజ్ కోట్, షోలాపూర్, శాంత్రగచ్చి,మాల్దా టౌన్, బిలాస్ పూర్, దానాపూర్, రాక్సువల్,నహార్ లాగున్ (ఈటానగర్) లకు హోలీ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు వివరించారు.

## మురడి అంజన్న సేవలో రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ ఆదెన్న



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి సేవలో రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ ఆదెన్న శ్రీనివాసరావు(కొంచనపల్లి ఆదెన్న) ఆదివారం దర్శించుకున్నారు.. కమిషనర్‌కు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి వంశీకృష్ణ, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, వీఆర్వో రఘునాథ్, ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులుఆయనకు పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.

## టిడ్కో గృహ నిర్మాణాల్లో ఎట్టకేలకు కదలిక..

▸ మొదటి పేజీ తరువాయి

లబ్దిదారుల కు ఇవ్వాలనే నిశ్చయంతో ప్రభుత్వం తక్షణమే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని టిడ్కో కాలనీలో ఇప్పటికే పనులు ప్రారంభమైనట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. కదిరి టిడ్కో కాలనీలో విద్యుత్తు పనులు జరుగుతున్నాయని ఏఈ రాజశేఖర్ పేర్కొన్నారు. పుట్టపర్తి, ధర్మవరం మున్సిపాలిటీల పరిధిలోని కాలనీలలో సైతం పేరుకుపోయిన ముళ్ళకంపలను, చెత్త చెదారం తదితర వాటిని తొలగిస్తూ శుభ్రం చేయిస్తున్నామని, ఈ నెల చివరిలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో పనులు ప్రారంభం అవుతాయని ఏఈ పేర్కొన్నారు. వేల మంది లబ్ధిదారులు లబ్ధిదారుడి వాటాలు చెల్లించి గత ఏడు సంవత్సరాల నుంచి సొంత నివాసాల కోసం ఎదురుచూస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక టిడ్కో గృహాలలో కదలిక ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి పనులు తిరిగి చేపట్టాలని ఆదేశాలు రావడంతో, బ్యాంకు రుణాలు పొంది కంతులు చెల్లిస్తున్న లబ్దిదారుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోంది.

## రాష్ట్ర సమాచార కమిషనర్ ఆదెన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఆపస్



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : రాష్ట్ర సమాచార కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి అనంతపురం వచ్చిన గాజుల ఆదెన్న ని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం(ఆపస్) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేసి ఆపస్ 2026 డైరీ ని అందించారు. కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శివప్రసాద్ నాయుడు, వై. రామన్న, జిల్లా కార్యదర్శులు పిజి రమేష్, దాసరి వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఊరు మమకారం నెల జీతం విరాళం

### కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ రూ.50వేలు పాఠశాల అభివృద్ధికి చేయూత

### ఎమ్మెల్యే పిలుపుతో పాఠశాల అభివృద్ధికి బాటలు వేస్తున్న దాతలు



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పుట్టిన ఊరిపై మమకారంతో పాఠశాల అభివృద్ధికి ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ నెల జీతం 50 వేల రూపాయలు ప్రధాన ఉపాధ్యాయుడు భజంత్రీ శ్రీనివాసులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి, మా గ్రామ పాఠశాల అభివృద్ధికి 50వేల రూపాయలు విరాళామందించడం నాకు సంతృప్తి కలిగిందన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు మా గ్రామ పాఠశాల అభివృద్ధికి తన సొంత నిధులు 5 లక్షల రూపాయలు ఇచ్చి, ఎంతోమంది దాతలను మా పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సురేంద్రబాబు పిలుపుతో దాతలు అభివృద్ధికి బాటలు వేస్తున్నారన్నారు. మా గ్రామంలో హిందీ ఉపాధ్యాయుడు బద్దె నాయక్ సమాజ సేవతో పాటు, పాఠశాల అభివృద్ధికి ముందు అడుగు వేసి, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మమేకమై పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని బద్దె నాయక్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మా గ్రామంలో మా తల్లిదండ్రులు మమ్మల్ని ఉన్నత చదువులు చదివించడానికి ఎక్కడో దూరపు పట్టణాలకు పంపించి, చదివించారని అలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదని పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రజాప్రతినిధులు కృషి చేయడం మా గ్రామ విద్యార్థుల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు భజంత్రీ శ్రీనివాసులు, బద్దే నాయక్ మాట్లాడుతూ వెంకటేష్ నాయక్ స్వచ్ఛందంగా 50వేల రూపాయలు పాఠశాల అభివృద్ధికి ఇవ్వడం గర్వ కారణమన్నారు. వెంకటేష్ నాయక్ మా కొడికి గ్రామంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ప్రభుత్వ ఉద్యోగం సాధించి, పుట్టిన ఊరు మమకారంపై స్వచ్ఛందంగా 50వేలు రూపాయలు అందించడం పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వెంకటేష్ నాయక్ అభినందలు తెలిపారు.





## ముగిసిన బుదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి ఉత్సవాలు

### అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్లల్లో భాగంగా శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం మాఘ సప్తమి ఆదివారం శ్రీ హనుమంతరాయ స్వామి మూడు రోజుల తిరునాళ్ళ ఘనంగా ముగిసాయి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం ప్రాతః కాల పూజ, శ్రీవారికి అభిషేకములు దర్శనము, సుందరకాండ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నివేదన, తీర్థ ప్రసాదాలు వినియోగించారు. ఉదయం నుంచే పెన్నానది లో భక్తులుమంగళ స్నానాదులు చేసి అశ్వర్థ నారాయణ కట్ట దర్శనం చేసుకుని అనంతరం శ్రీ హనుమంతరాయ స్వామి, శ్రీ పద్మావతి వెంకటరమణ స్వాములను దర్శనం చేసుకున్నారు. వచ్చిన భక్తులకు రాళ్లపల్లి మనోజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాళ్లపల్లి అనంతయ్య సిస్లాన్ గ్రూప్ చైర్మన్ వారిచే అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శనం చేసుకున్న అనంతరం ఆలయ ప్రాంగంలో ఏర్పాటు చేసిన గాజుల అంగళ్ల, చెరుకు అంగళ్ళు తినుబండరాల దుకాణాల్లో భక్తులు కొనుగోళ్లతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. ఈ తిరునాళ్ళలో చుట్టుపక్క గ్రామాల నుంచి కాక కర్ణాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి తొమ్మిది గంటలకు రామసాగరం గ్రామంలో పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు పూజారిజ్ఞానేశ్వర్, కార్యనిర్వాహణాధికారి బాబు, ధర్మకర్తలు ఎర్రి స్వామి, శివశంకరయ్య సలహాదారుడు మురళీకృష్ణ పూజారి వాసుదేవరావు, భక్తులు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ, ఏఎస్ఐలు రాందాస్, కృష్ణమూర్తి, పోలీసులచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## సుబ్రహ్మణ్యేశ్వరుడికి ప్రత్యేక పూజలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ఆదివారం మాఘ మాసం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన ఆర్చకులు రామాచార్యులు వేకువ జామున స్వామి వారికి వివిధ అభిషేకాలు చేసి, ప్రత్యేక అలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కోర్కెలు మొక్కులు నెరవేర్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం ఆలయంలో భక్తుల భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

## కనేకల్లు - హైదరాబాదు ప్రైవేట్ బస్సులో లగేజీ మోతలు

### విహెచ్పి అధ్యక్షులు రవి




కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రైవేటు బస్సుల్లో లగేజీ కి డబ్బులు ఇస్తాను సారంగా వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేదని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదు నుండి కనేకల్లుకు అద్వైత్ ట్రావెల్స్ నందు పార్శల్స్ హైదరాబాద్ నుండి కనేకల్ కు నాలుగు చిన్న సంచులకు 1100 రూపాయలు లగేజీ చార్జి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వేరే ప్రైవేట్ ట్రావెల్స్ లో అనగా హైదరాబాద్ నుండి రాయదుర్గానికి ఇతర ప్రైవేట్ ట్రావెల్స్ లో 50 నుండి 100 రూపాయలు మాత్రమే తీసుకుంటున్నారు అన్నారు. కానీ కనేకల్ కు బుక్ చేసినందుకు ఒకేసారి నాలుగు చిన్న బ్యాగులకే 40 నుండి 50 కేజీల అన్ని బ్యాగులు చేరి తూకం ఉంటాయి ఈ కొద్దిపాటి పార్సల్కే 1100 రూపాయలు చార్జ్ చేసినారు ఒక మనిషికి కూడా అంత ఛార్జ్ ఉండటం లేదు ఈ పార్సల్ ఛార్జ్ చూసి కనేకల్ బదులుగా రాయదుర్గానికే పార్సల్ చేపించుకుని ఉంటే బాగుండునని ఆయన అన్నారు. అధికారులు స్పందించి ప్రైవేటు బస్సుల లగేజీ దోపిడీలను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## పరీక్షలు అంటే భయం వద్దు...

### లక్ష్యసాధన కోసం పెన్ను గురి పెట్టు

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు బంగి శివ



కనేకల్లు, మేజర్ న్యూస్ : విద్యార్థులు పరీక్షలు అంటే భయపడడం మానుకోవాలని పరీక్షలు అంటే భయపడకుండా లక్ష్యసాధన కోసం మీ పెన్నును గురి పెట్టాలని పదవ తరగతి విద్యార్థులకు విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు బంగి శివ విద్యార్థులకు సూచించారు. కనేకల్ పట్టణంలోని 10వ తరగతి విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాస్ మాదిరి పరీక్షను నిర్వహించారు. ఆదివారం కనేకల్ పట్టణంలోని స్థానిక ఏపి మోడల్ స్కూల్ లో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ, యూటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహులు ప్రశ్నాపత్రాలు విడుదల చేశారు. పరీక్ష హాల్ ను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం పోగొట్టుకోవాలని, మాదిరి పరీక్షలను రాయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు సమస్యలపై పోరాటాలే కాకుండా విద్యార్థుల చదువుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వందలాది మంది విద్యార్థులు పరీక్షలు రాశారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ తెలియజేశారు. విద్యార్థుల్లో పరీక్షల భయం పోగొట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా యూటిఎఫ్ తో కలిసి ఈ ప్రజ్ఞ వికాస్ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు వలి, సచిన్, జస్వంత్, భాస్కర్, కిరణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### ఏపీ జిఈఏ నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని రాప్తాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు పరిటాల సునీత తెలిపారు. ఆదివారం నగరంలోని తన నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులతో ఉద్యోగుల సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్నదని తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలన్నింటిని చెల్లించే విధంగా ఇప్పటికే ప్రణాళిక బద్ధంగా



చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయానికి స్థలం కేటాయింపు కొరకు కూడా సహకరిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోపీకృష్ణ, రాము నాయక్, సంఘం జిల్లా, తాలూకా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, పూజారి ముత్యాల గంగరాజుస్వామి మాట్లాడుతూ.. ఆది, మంగళ, శుక్రవారాల్లో ముత్యాలమ్మవ్వ వారికి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శివ స్వాముల ఇరుముడి కార్యక్రమం



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ మండల పరిధిలోని పలు గ్రామాల నుండి నేడు శివ స్వాములు ఇరుముడి కార్యక్రమాలు ముగించుకొని శ్రీశైల యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెద్దవడుగూరు లక్ష్మంపల్లి చింతలచెరువు రావులుడికి గ్రామాల నుండి శివదీక్షాపరులు పెద్ద ఎత్తున ఇరుముడి లతో శ్రీశైలం బయలుదేరారు. ప్రధానంగా పెద్దవడుగూరుపేట ఉమామహేశ్వర ఆలయంలో చేపట్టిన ఇరుముడి కార్యక్రమానికి జ్యోతిష్య రత్న పురోహితులు ఆనంద్ కుమార్ శర్మ గారు సారథ్యం వహించారు ఈ సందర్భంగా శివ స్వాములకు శివ ఆలయంలో ఇరుముడి కార్యక్రమాన్ని గురుస్వామి నాగిరెడ్డి ఆధ్వర్యంలో శివ స్వాములు భక్తి శ్రద్ధల మధ్య ఇరుముడి కార్యక్రమాన్ని ముగించుకొని శ్రీశైలానికి యాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు వారి బంధువుల స్నేహితులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కమిషనర్ కు అభినందనలు .



కుందుర్పి (మేజర్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గాజుల అదెన్నను జిల్లా కేంద్రం లో ఆదివారం కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండల బలిజ సంఘం అధ్యక్షులు కుందుర్పి హైస్కూల్ కమిటీ చైర్మన్ రాంబాబు,స్వాతి, రాధాస్వామి స్కూల్ కరస్పాండెంట్ జర్నలిస్ట్ రాజు ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి గోవిందరాజులు ఆదెన్న కలిసి శాలువా, పులమలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## మహాశివాభిషేకం, శివపార్వతుల కళ్యాణ ఏర్పాట్ల పరిశీలన



అనంతపురం మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పురస్కరించుకొని ఈనెల 15 జిల్లా కేంద్రంలో మహాశివాభిషేకం, శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని.. వేలాది మంది భక్తుల మధ్య.. అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ ఏర్పాట్లను ఆదివారం నగరంలో సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కార్యక్రమ నిర్వాహకులు, ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లాప్రసాద్, నాయకులు కురుబ నారాయణస్వామి పరిశీలించారు. మహాశివరాత్రి, శివపార్వతుల కల్యాణోత్సవంకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంది భక్తులు తరలి రానున్నారని.. కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. భక్తులకు అసౌకర్యాలు లేకుండా చెప్పటాలని.. నిర్వాహకులకు పలు సలహాలు సూచనలను ఎంఎస్ రాజు సూచించారు.

## ఉరవకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా మీనుగ వరప్రసాద్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన తెదేపా ఎస్సీ విభాగం సీనియర్ నాయకులు మీనుగ వరప్రసాద్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. ఆదివారం మీనుగ వరప్రసాద్ విలేకరులతో మాట్లాడారు. పాలకవర్గం సమన్వయంతో ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు వరప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. తెదేపా అభివృద్ధికి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తగినంత గుర్తింపు ఇచ్చి పార్టీ పదవుల్లో అవకాశం కల్పిస్తున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు మీనుగ వరప్రసాద్ చెప్పారు.

## శివ స్వాములు ఇరుముడి కార్యక్రమం



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లో మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు శివమాల ధరించిన స్వాములకు దేవాలయం అర్చకులు గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మండల కాలము శివ దీక్ష చేసి శ్రీశైలం ఇరుముడితో వెళ్లి ఆ పరమశివునికి ఇరుముడి సమర్పించి దర్శనం చేసుకుంటామని విజయ్ స్వామి తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అమెరికా, యూరప్ తో భారత ప్రభుత్వం కుదుర్చుకున్న ఫ్రీ ట్రేడ్ ఒప్పందమును రద్దు చేయాలని ఈనెల 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపడుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య, సిఐటియు మండల నాయకుడు పుష్పరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం రూరల్ మండలంలోని సోమలదొడ్డి గ్రామంలో సమ్మె పోస్టర్లను వారు ఆవిష్కరించారు. రైతు, కార్మిక, కర్షకులకు... అన్యాయం చేకూర్చే విధానాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా చేపట్టే నిరసన ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు కోరారు.

## ఆరు కోట్లతో వంతెన పనులకు భూమి పూజ

### సిమెంట్ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే కాలువ



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మాల్యం వేదవతి హగిరి మీద వంతెన లేక ప్రజలు నరకయాతన పడేవారు. ఈ దుస్థితి రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు దృష్టికి తెలుగుదేశం పార్టీ నాయకులు తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందించి నూతన బ్రిడ్జి నిర్మాణం కొరకు 6కోట్లతో నిధులు మంజూరు చేయించారు. ఆదివారం ఈ పనులకు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. అలాగే హనుమాపురంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డుకి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వన్నారెడ్డి హనుమాపురం ప్రెసిడెంట్ జయ రామ చౌదరి, ఎంపీటీసీ నరేంద్ర బాబు, నాయకులు వేలూరు మరియప్ప, మిల్లు చంద్రశేఖర్ గుప్తా, చెరువు సంఘం అధ్యక్షులు బీటీ రమేష్, గాజుల విజయ్ కుమార్, ఆనంద రాజులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రంగా పశువుల నీటి తొట్టెలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామంలో పల్లె కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన పశువుల నీటి తొట్టి అపరిశుభ్రంగా మారి నీరు పాచిపట్టి ఉన్నాయి. మూగజీవాలు ఆ నీటినే తాగి వాటి దాహార్తిని తీర్చుకుంటున్నాయి. నీరు పాచి పట్టి, తాగడానికి ఇబ్బందికరంగా తొట్టెలు మారాయి. అంతేకాకుండా వాటి చుట్టూ పలు రకాల తీగ జాతి మొక్కలు, పిచ్చి మొక్కలు మొలచి వాటి ఆకులు కూడా నీటి తొట్టెల్లో పడి కుళ్ళుతున్నాయి. ఆ నీటినే మూగజీవాలు తాగాల్సి వస్తుంది. మూగజీవాలకు మాటల రాకపోవడంతో వాటి ఆవేదన వ్యక్తం తెలివితేటలు ఉన్న మనుషులే మానవత్వంతో వాటిని శుభ్రం చేయాల్సి ఉంది. వాటిని పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు వాటి మీద కనీస దృష్టిని కూడా సారించకపోవడంతో నీటి తొట్టెలు కాస్త మురికి కూపాలుగా మారుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి మూగజీవాల కు స్వచ్ఛమైన నీటిని అందించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

## కందేపల్లి వీధులలో కంపు కొడుతున్న దుర్వాసన



బొమ్మనహాల్, మేజర్ మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గోవిందవాడ పంచాయతీ పరిధిలోని కందేపల్లి గ్రామంలో ఏ వీధిలో చూసిన మురికి నీరు నిలువ ఉండి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రహదారి, వీధులు, మురికి నీరు నిలువ ఉండి దోమలకు నిలయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి నీరు నిల్వ ఉండడంతో ప్రతి ఒక్కరూ ఇదేమి గ్రామం ఇంత వాసన ఎక్కడపడితే అక్కడ మురికి నీరు ఉన్నాయని పలువురు విమర్శిస్తున్నారు. అంగన్వాడి కేంద్రం వద్ద దుర్వాసన కంపు కొడుతున్నది. గ్రామ సర్పంచ్ శుభ్రం చేయిస్తున్న వీధుల్లో నివాసం ఉంటున్న ప్రజలు బట్టలు పిండే నీళ్లు, స్నానం చేసే నీళ్లు వీధుల్లోకి వదులుతుండడంతో వాసన కంపు కొడుతున్నది. రాత్రి పూట వృద్ధులు వికలాంగులు బయటకు రావాలన్న ఇబ్బందులు గురవుతున్నారు. గ్రామంలోని మురికి నీరు పూర్తిగా అరికట్టాలని అధికారులను కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## నేడే ఎమ్మెల్యే సింగేపల్లికి రాక

బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం సింగేపల్లి గ్రామంలో సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు చేతుల మీదుగా పట్టదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నారని మండల కన్వీనర్ బలరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## హిందూపురంలో జెసిబి యజమానుల ర్యాలీ.. ధరల పెంపు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో జెసిబి యజమానులు పెరిగిన డీజిల్, విడిభాగాలు, నిర్వహణ ఖర్చులు దృష్ట్యా తమ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించారు. సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సమావేశం నిర్వహించి అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.అనంతరం జెసిబి వాహనాలతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభమై వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, ఎం.ఎఫ్ రోడ్, అంబేద్కర్ సర్కిల్, సద్భవన్ సర్కిల్, తెలుగు తల్లి విగ్రహం వరకు సాగింది. కనీస పనికి 3,000, గంటకు 1,300 ధర నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిబి ఓనర్లు హనుమంత్ రెడ్డి, నేపాల్ నాగరాజ్, ఆనంద్ కుమార్,లోకేష్,ఆనంద్, వెంకటేష్, సడ్లపల్లి మల్లికార్జున, శివారెడ్డి, ప్రకాష్,సంతోష్ రెడ్డి, మనోహర్,దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,





శ్రీ వేంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్టీఐ రాష్ట్ర కమీషనర్

## దశభుజ గణపతిని దర్శించుకున్న రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో న్యాయవాది మురళి, బండి క్రిష్ణమూర్తి, పూజారి



ఆర్టీఐ కమీషనర్ ను కలిసిన సామాజిక కార్యకర్తలు, బందు మిత్రులు

శివప్రసాద్, రాచేపల్లి శివ, బలిజ సంఘం ప్రెసిడెంట్ రామాంజినేయులు, కోదండపత్తి, గువ్వల ఎర్రిస్వామి, పనుపులేటి రాజు, విజ్జి, ఎద్దుల పవన్, బండి విక్రమ్, సుధాకర్, లక్ష్మీపతి, నాగభూషణ, రామ్మూర్తి, వెంకటేశులు, అనంతపురం మేకల వేణు, దండు శ్రీనివాసులు, కణేకల్లు మురళి, పెద్ద తిప్పేస్వామి, రాపా ప్రకాష్, సిమెంట్ శీన, అణ్ణె బసవరాజు, తాడాల సతీష్, భాస్కర్, తాడాల శంకర్ , వడ్రహొన్నూరు కురుబ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 3 కోట్ల వ్యయంతో పెన్నా బండ్

### – భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో జెసి పార్క్ వద్ద పెన్నా నది తీరాన బండ్ ఏర్పాటు కు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా జేసీ భూమి పూజ పనులను ఆదివారం టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ నిర్మాణం రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. అలాగే దాదాపు ఒక కోటి యాభై లక్షలు జెసి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులు వెచ్చించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తం దాతల సహాయ సహకారాలతో నిర్మించడం జరుగుతోంది అన్నారు. త్వరలో పెన్నా నది నందు నిర్మించిన సబ్ సర్ఫేస్ డ్యాం కి సంబంధించి ఇప్పటికే అధికారులు సన్నాహాలు చేస్తున్నారు . ఈ నిర్మాణం పూర్తి ఐతే పట్టణ వాసులకు పెన్నానదీ తీరాన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడనుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులు ఎస్వి రవీంద్రారెడ్డి, హరినాథ్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**వివాహ వేడుకకు హాజరైన జెసి:** పట్టణం లో ని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు జరిగిన చాంద్ టాకీస్ జాకీర్ కుమార్తె నిఖ వేడుకకు జెసి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## ఎప్పుడు ఎక్కడ ఉంటారో?

### –ఫోన్ చేస్తే స్పందించరు... ఆఫీస్ కు వెళ్తే ఫీల్డ్ లో ఉన్నామంటారు

### – రూరల్ మండలంలోని కొందరు వీఆర్వోల పనితీరు పై అర్జిదారులలో అసంతృప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు, ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం, వివిధ సర్టిఫికెట్ల మంజూరు కోసం గ్రామ రెవెన్యూ అధికారులు( వీఆర్వోలు) సంతకాల కోసం అటు సచివాలయాలు.. మండల తహసిల్దార్ కార్యాలయం.. చుట్టూ తిరుగుతూ.. సకాలంలో.. పనులు పూర్తికాక.. ఇబ్బందులు గురవుతున్నారు. ముఖ్యంగా మండలంలోని గ్రామీణ ప్రజలు.. ఏదైనా సర్టిఫికెట్ కోసం, లేదా భూ సమస్య పై.. మొదట సంప్రదించేది గ్రామస్థాయి విఆర్ఓలనే. అయితే ప్రజలకు.. ప్రభుత్వ సేవకులుగా.. బాధ్యతాయుతంగా.. సకాలంలో పనులు చేయాల్సిన బాధ్యత.. వీఆర్వోలు, పై స్థాయి అధికారులపై ఉంది. అయితే గ్రామస్థాయిలో.. ప్రజల సమస్యల పరిష్కారంలో విఆర్వోలు నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తున్నారు. ప్రజలు ఏదైనా సమస్యపై ఫోన్ చేస్తే సచివాలయంలో ఉన్నామని, అక్కడికి వెళ్తే.. తహసిల్దార్ కార్యాలయంలో ఉన్నామని, అర్జీతో అక్కడికి వెళ్లిన .. ఫీల్డ్ కి వెళ్లామని చెప్పుకుంటూ.. రోజులు.. వారాల తరబడి.. కార్యాలయం చుట్టూ.. ప్రజలు తిప్పుకుంటున్నారు. రెవెన్యూ సమస్యలు సకాలంలో పూర్తి చేయడం లేదని లేదని... వీఆర్వోలు, పై స్థాయి అధికారులపై.. అర్జీలు ఇచ్చిన వారే... అనేకమార్లు.. కార్యాలయంలోనే గొడవ పడిన సందర్భాలు ఉన్నాయి. కొందరు వీఆర్వోలు ఆదాయం పనులకు ప్రాధాన్యత ఇస్తూ.. మరికొందరికి చిన్న చిన్న సమస్యలకు కూడా.. వారాల తరబడి తిప్పుకుంటూ.. నిర్లక్ష్యం వహించడంపై అర్జీదారులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది.

## కళ్యాణ మంట పాలు





**లైటింగ్.. ఫ్లవర్ డెకరేషన్.. సప్లయర్స్.. బ్యాండ్.. క్యాటరింగ్.. మావద్దె తీసుకోవాలని హుకుం..**

▸▸ మొదటి పేజీ తరువాయి

భేటీ బచావో.. భేటీ పడావో.. తో మాత్రమే తల్లిదండ్రుల బాధ్యత తీరిపోదు. ఆడపిల్లలకు మంచి సంబంధం కుదిరించడం తల్లిదండ్రులకు ఎంత పెద్ద సవాలో.. అంతకుమించి వారి వివాహాలను చేయడం ఆర్థిక సమస్యగా మారుతుంది. ఆడపిల్లల తల్లిదండ్రులు కట్న కానుకల కంటే కూడా అదనంగా కళ్యాణమంటపాల నిర్బంధ దోపిడీకి అధికంగా వ్యయం చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. 18 సంవత్సరాలకు పైబడి అల్లారు ముద్దుగా పెంచుకున్న మహాలక్ష్మి లను ఓ అయ్య చేతులో పెట్టేందుకు ఆ తండ్రి పడే తపన తాపత్రయం అంతా ఇంతా కాదు. నిశ్చయ తాంబూలం మొదలు అప్పగింతల వరకు ఆ తల్లిదండ్రులు తమకు అంత ఆర్థిక స్తోమత ఉన్న లేకపోయినా.. కన్న కూతురి కళ్ళల్లో ఆనందం కోసం చీర సారె కట్నకానుకలు తలకు మించిన భారమని తెలిసినప్పటికీ సమకూర్చుతారు. చాలా సందర్భాల్లో.. కన్న కూతురికి అంతటి ఆర్థిక స్తోమత లేదమ్మా అంటూ సర్ది చెబుతారు. ఎన్నో ఎమోషనల్ కాంప్రమైజ్ లు ఈ మధ్యకాలంలో తల్లిదండ్రులు కన్న కూతురి మధ్య జరిగిపోతాయి.

### రెవెన్యూ.. మునిసిపల్ అధికారులు కట్టడి చేసేరా..?

పేద మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులుకు చిల్లుగా మారిన ఈ కళ్యాణమండపాల ఆగడాలను రెవెన్యూ, మున్సిపల్ అధికారులైన కట్టడి చేసేరా..? జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని.. ఫంక్షన్ హాల్స్ యజమానుల నిర్బంధాలకు తిలోదకాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

తమకున్నంతలో బంధుమిత్ర శ్రేయోభిలాషులు నడుమ వివాహం చేయాలనుకున్న తల్లిదండ్రులకు కళ్యాణ మండపాలు కంటతడి పెట్టిస్తున్నాయి. కేవలం ఫంక్షన్ హాల్ కు మాత్రమే పరిమితం కావాల్సిన కళ్యాణ మండపాల యజమానులు తమ స్వలాభం కోసం లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్, బ్యాండ్ మేళం, సప్లయర్స్.. క్యాటరింగ్.. తమ వద్దె తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్నాయి. ఫలితంగా నిర్బంధ ఆడంబరాలకు తల్లిదండ్రులు అప్పుల పాలవుతున్నారు.











### హాలుకు మాత్రమే బిల్లు.. మిగిలినదంతా జీరో బిజినెస్.. జీఎస్టీ అధికారులు ఏం చేస్తున్నారు..?

కళ్యాణమంటపాలను బుక్ చేసుకుంటే కేవలం హాలుకు మాత్రమే బిల్ ఇస్తున్నారు. లైటింగ్, ఫ్లవర్ డెకరేషన్, సప్లయర్స్, క్యాటరింగ్ తదితర వాటికి ఎలాంటి బిల్లు ఇవ్వడం లేదు. జీరో బిజినెస్ ద్వారా లక్షలకు లక్షలు కొల్లగొడుతున్నారు. మరి జీఎస్టీ అధికారులు ఏం చేస్తున్నారు..?

### కలెక్టర్ సార్ ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలవాలి..

బయట తీసుకొనే సౌలభ్యం ఉంటే.. బేరాలు ఆడే అవకాశం ఉంటుంది. లేదా తెలిసిన వారి ద్వారా తక్కువ ధరకు తీసుకునేందుకు సౌలభ్యం ఉంటుంది. అలా కాకుండా.. తమ ఫంక్షన్ హాల్లో వివాహం చేసుకోవాలంటే తాము చెప్పిన వారి వద్దే తీసుకోవాలని లేకపోతే కళ్యాణ మండపాలు అద్దెకు ఇవ్వమని బరితెగించి చెప్పే హక్కు వీరికి ఎవ్వరు ఇచ్చారు..? జిల్లా కలెక్టర్ సార్ ఈ నిర్బంధ దోపిడీ నుండి తల్లిదండ్రులకు మీరే అండగా నిలవడం ద్వారా ఎంతోమంది తల్లిదండ్రులకు మేలు చేసిన వారవుతారు.

# సర్వోదయ జూనియర్ కళాశాలలో ఎస్ జె సి సెట్ స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహణ..

### అత్యధిక సంఖ్యలో పరీక్షలకు హాజరైన ఐదు మండలాల విద్యార్థిని విద్యార్థులు

**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర పట్టణంలోని సర్వోదయ జూనియర్ కళాశాల నందు ఆదివారం రోజు పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ జె సి సెట్ మరియు స్కాలర్షిప్ టెస్ట్ నిర్వహించడం జరిగినది. ఈ పరీక్షలకు ఐదు మండలాల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా..కళాశాల చైర్మన్ వీరభద్రప్ప మాట్లాడుతూ..ఈ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులకు సర్వోదయ కళాశాల యందు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని మరియు మారుమూల ప్రాంతాలలోని పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందిస్తామని తెలియజేశారు. అలాగే పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఏపీఆర్జేసీ పాలిటెక్నిక్ మరియు ఆర్జీటి సెట్ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్ ఇవ్వబడుతుంది. ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుని నిరక్షరాస్యత అనే పదాన్ని పేదరికాన్ని నిర్మూలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వీరభద్రప్పతోపాటు ఏవో దివిత్ కళాశాల ప్రిన్సిపల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.






# కదిరి కొండ చుట్టూ గిరి ప్రదర్శన

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం అయిన స్వాతినక్షత్రంలో భాగంగా ఆదివారం కదిరి కొండ చుట్టూ అశేషభక్త జనం గిరి ప్రదర్శన చేశారు. ఉదయం నుంచి భక్తులు ఆలయంలో స్వామివారిని దర్శించుకొని పురవీధుల గుండా గోవింద నామ స్మరణతో పాదయాత్రగా లఘువమ్మ కొండకు చేరుకొని స్తోత్రాద్రికి హారతి సమర్పించిన అనంతరం గిరి ప్రదక్షణ చేశారు. కొండ చుట్టూ పులులు సంచారిస్తున్నానే అపోహ కలగకుండా భక్తులకు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసులు రెడ్డి, రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ అధికారి గుర్రప్ప పర్యవేక్షించారు.గిరి ప్రదక్షణకి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు ప్రసాద వితరణ చేశారు. భక్తాదులకి కుర్లి నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు ఫలహారం మరియు శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేశారు. భక్తాదులు కొండ చుట్టూ సరైన మార్గం సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరుకుంటున్నారు.



# నవ సమాజ నిర్మాణం ప్రతి యువత బాధ్యత

### ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ చంద్రశేఖర్

**హిందూపురం మేజర్ న్యూస్:** – ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్లో జరిగిన రెండు రోజుల ట్రైన్ ది ట్రైనర్ కార్యక్రమం లో శిక్షణ పొంది, అంతకుముందు ఆన్లైన్లో 40 రోజుల పాటు శిక్షణ పొంది సర్టిఫైడ్ ట్రైనర్ గా ధృవపత్రాన్ని ఆ సంస్థ అధినేత గంప నాగేశ్వరరావు చేతుల మీదుగా అందుకోవడం చాలా గర్వంగా ఉందని శ్రీ శేఖర్ అకాడమీ డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన ఆయన ఒక చిన్న పల్లెటూరు లో సామాన్య కుటుంబంలో జన్మించి ఎన్నో ఒడిదుడుకుల ను ఎదుర్కొని నేడు ఒక ఒక అకాడమీకి డైరెక్టర్ గా పని చేయడంలో తాను ఎదుర్కొన్న సాధకబాధకాలు యువతకు రాకూడదని, వారికి సరైన దిశ నిర్దేశం చేసి, వారిని నవ సమాజ నిర్మాణంలో భాగస్వా ములను చేయాలనే సామాజిక బాధ్యత ఈ సర్టిఫికేట్ ద్వారా నాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా చాలా మందిని తమ ప్రతిభ ఆధారంగా గుర్తించి వారికి శిక్షణ తరగతులు నిర్వహించి సమాజంలో బాధ్యతతో కూడిన సైన్యాన్ని తయారు చేసిందన్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆశ యాలకు అనుగుణంగా తనవంతు పాత్రను పోషించడంలో తాను ఎనలేని కృషి చేస్తానని, ఇంపాక్ట్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.








# కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో పోలీసుల నిఘా..

### నిఘా ప్రాంతాలను పరిశీలిస్తున్న సిఐ సుబ్రహ్మణ్యం.

**మడకశిర రూరల్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసాంఘిక శక్తులను రూపుమాపే దిశగా గంజాయి పేకాట కర్ణాటక మద్యం లాంటి తదితర నిర్మూలనలో భాగంగా..సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహళ్లి పంచాయితీ జమ్మనిపల్లి,కి అతి చేరువలో ఉన్న కర్ణాటక సరిహద్దు ప్రాంతాలలో శాంతి భద్రతల దృష్ట్యా డ్రోన్ కెమెరాల ద్వారా కర్ణాటక సరిహద్దు ప్రాంతలైన దొమ్మితి మరి వెంకటాపురం పరిసర ప్రాంతాలలో మడకశిర అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం వారి పోలీసు సిబ్బంది తో కలిసి డ్రోన్ కెమెరాల ద్వారా చుట్టుపక్కల అనుమానిత ప్రాంతాలలో పరిశీలన చేపట్టారు.

# వైఎస్సార్ సిపి గ్రామ కమిటీలు ఏర్పాటు

**ఎన్ పి కుంట, మేజర్ న్యూస్ :** ఎన్ పి కుంట మండల పరిధిలోని గూటిబైలు, మేకలచెరువు, ఎదురుదోన పంచాయతీలలో ఆదివారం వైఎస్సార్సీపీ కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కొత్త రంగా రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఏర్పాటు పై రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ విభాగం మండల అధ్యక్షుడు ఎద్దుల కేశవ, గ్రామ కన్వీనర్ సాంబశివ, బీసీ సెల్ నాయకులు ఆదెప్ప నాయుడు, పంచాయతీల పరిశీలకులు ఖాదర్ బాషా, అల్లాబక్షు, రామకృష్ణ, పెడబల్లి గ్రామ కార్యదర్శి ఎం శివయ్య, వైస్సార్సీపీ నాయకులు చెన్నకృష్ణారెడ్డి, మహమ్మద్ హనీఫ్, మదర్ భాష, మల్లికార్జునరెడ్డి, పురుషోత్తంరెడ్డి, ప్రకాష్, సురేంద్ర రెడ్డి, రమణారెడ్డి, శ్రీరాములు, బావ, రవి నాయక్, విజయ్, రెడ్డప్ప, రమణ తదితరులు ఉన్నారు.



# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలోకి 300 కుటుంబాలు చేరిక

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి సవిత

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంకు చెందిన సిపిఐ సీనియర్ నాయకులు కొండంపల్లి శ్రీరాములు, ఏఐటీయూసీ నాయకులు కిష్టప్ప, వెంకటరాముడు, నరసింహామూర్తి, వెంకటేష్, జాఫర్, అల్లా బకాష్, వెంకటలక్ష్మమ్మ తో పాటు మరో 300 కుటుంబాలు రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పార్టీ లోకి చేరగా.. వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. మంత్రి సవిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 18 నెలల్లోనే రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రతివర్గాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గంలో మౌలిక వసతులు, రహదారులు, తాగు నీరు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతున్నాయనిపేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి సవితమ్మ సారథ్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా అనుకూల పాలనకు నిదర్శనం గానే వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాల పంపిణీ

### గత ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే ఇళ్ల నిర్మాణం ఆలస్యం

### ఎమ్మెల్యే పరిటాల సునీత

### బుక్కచెర్ల గ్రామానికి చెందిన నిరుపేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇళ్ల పట్టాలు అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామానికి చెందిన నిరుపేదలకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో బుక్కచర్ల గ్రామానికి చెందిన 8మంది నిరుపేదలకి ఒక్కొక్కరికి 2సెంట్లు ప్రకారం ఇంటి స్థలాలు కేటాయించి... పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు వలనే ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతోందని అన్నారు. ఇప్పటికే గ్రామాల వారిగా ఇళ్ల పట్టాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. కేవలం అర్హత ఉంటే చాలని.. పార్టీలు ఈ ప్రభుత్వం చూడదని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



# తీరిన సమస్య...హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలకవేముల క్రాస్ లో గత రెండు రోజులుగా జాతీయ రహదారి పనులు చేపట్టడంతో తమ ఇబ్బందులు తీరాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మలక వేముల క్రాస్ పరిధిలోని జాతీయ రహదారి పూర్తిగా దెబ్బ తినడం, గోతుల మయంగా మారడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం నిత్యకృత్యంగా మారింది. పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురి కావడం జరిగిందని, రహదారి పనులు అసంపూర్తిగా వదిలి వేయడంతో చెలరేగు తున్న దుమ్ము ధూళీ కారణంగా రహదారి సమీపానగల దుకాణ దారులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిందని, రహదారి సమస్యలు తీర్చాలంటూ జాతీయ రహదారిపై ఆందోళనలు రాస్తారోకోలు నిర్వహించి ఉన్నతాధికారుల దృష్టికి తేవడం సైతం జరిగిందన్నారు. జాతీయ రహదారి నవీకరణ లో భాగంగా రహదారి పొడవునా చేపట్టిన బ్లాక్ టాప్ పనులలో భాగంగా సైతం తార రోడ్డు ఏర్పాటు చేయడంతో తమ ఇబ్బందులు తొలగిపోయాయంటూ గ్రామస్తులు తెలి పారు. మలకవేముల క్రాస్ లో పెద్ద ఎత్తున భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు సంచరించడం జరుగుతోందని, గతంలో పలువురు వాహన దారులు గాయాల పాలు కావడం జరిగిందని, భవిష్యత్తులో రహదారి ప్రమాదాల నివారణ కోసం మలక వేముల క్రాస్ లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మలక వేముల పంచాయితీ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు బండి మల్లికార్జున ఈ సందర్భంగా కోరారు.



## ఏపిటిఎఫ్ రాష్ట్ర కమిటీలో ఇద్దరికి చోటు




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : విజయవాడలో ఫిబ్రవరి 7, 8వ తేదీలలో జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సత్య జిల్లా నుండి రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోనంకి అశోక్ కుమార్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బికే ముత్యాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ సత్య సాయి జిల్లా నుండి రాష్ట్ర కమిటీలో ఇద్దరికీ అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు, ఆర్ చంద్ర, జిల్లా గౌరవ అధ్యక్షులు త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు బలరామ్, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్, రవికుమార్, ధర్మవరం మండల పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి, దుర్గాప్రసాద్, రామక్రిష్ణ, రామాంజనేయులు, హరి, గోపాల, శేషు, రాఘవేంద్ర, కుల్లాయిరెడ్డి, చంద్ర, రఫీ, నాగేంద్ర, షబ్బీర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర కమిటీలో ధర్మవరం వాసులకు అవకాశం




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ఏపీ పద్మశాలియ సంఘం రాష్ట్ర కమిటీలో శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన మెడికల్ కుల్లాయప్ప ను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, జింక రాజేంద్రప్రసాదు రాష్ట్ర దర్శిగా నియమించడం జరిగిందని రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు అధికార పూర్వకంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ధర్మవరం పద్మశాలియ సంఘం నాయకులు, కుల బాంధవులు ఇరువురికి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమ మట్టి, ఇసుక తవ్వకాలు.. రవాణాపై ఉక్కు పాదం - ఆర్డీవో



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : అక్రమ మట్టి, ఇసుక త్రవ్వకాలు, రవాణా పై ధర్మవరం ఆర్డీవో మహేష్ ఉక్కు పాదం మోపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం డివిజన్ పరిధిలోని కొండలు, గుట్టల నుండి అక్రమంగా మట్టిని రవాణా చేస్తున్న వాహనదారులకు తీవ్రంగా హెచ్చరిక జారీ చేశారు. మైనింగ్ శాఖ వారిచే తగిన అనుమతులు లేకుండా మట్టి తవ్వకం, రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇటువంటి చర్యలకు పాల్పడితే వాహనాలను స్వాధీనం చేసుకొని, జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అక్రమ రవాణా వాహనాలను కోర్టుకు అప్పగించడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ మట్టి రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ, పోలీసు, గనుల శాఖల సమన్వయంతో నిరంతర తనిఖీలు చేపడతామని వారు స్పష్టం చేశారు. పట్టా భూముల్లో మట్టి లేదా ఇసుకను తవ్వి తరలించడానికి మైనింగ్ శాఖ వారి అనుమతి తప్పనిసరి అని తెలిపారు.

## రైలు కిందపడి రైల్వే ఉద్యోగి మృతి



అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 08: గార్లదిన్నె కల్లూరు రైల్వేస్టేషన్ల మధ్యలో రైలు కిందపడి రైల్వే ఉద్యోగి పై అరుణ్ ప్రసాద్ మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. జంగాలపల్లి రైల్వే స్టేషన్ లో గ్రేడ్ 3 టెక్నీషియంగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే రైలు కింద పడి మృతి చెందినట్లుగా రైల్వే ఎస్సై వెంకటేష్ తెలిపారు. దీంతో మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడి మృతి..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల అగ్రంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడిక్కడే మృతి.అక్కడ స్థానికుల వివరాల మేరకు ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ఒక ద్విచక్ర వాహనంలోని వ్యక్తి కింద పడిపోవడంతో అటుగా వెళుతున్న మరొక వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు మరొక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడని చెందాడని తెలియజేశారు. మరి నీ పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

### రైతులకు భూమి హక్కు కల్పించడమే

# ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కాలువ




కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతుల భూమి హక్కులను కాపాడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్పు రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అన్నారు. కనేకల్లు మండలం, మాల్యం గ్రామంలో అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చిత్రాన్ని ముద్రించి రైతులను అవమానించిందని విమర్శించారు. రైతుల భూమి హక్కుల పత్రాలు రాజకీయ ప్రచార సాధనాలు కావని స్పష్టం చేశారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల గౌరవాన్ని, హక్కులను కాపాడే దిశగా నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రైతుల భూమి హక్కులకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని కాలవ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు వేలూరి మరియప్ప, కన్వీనర్ ఎర్రగుంట వన్నారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, గాజుల విజయ్ కుమార్, శరభన్న గౌడ్, ప్రభాకర్, క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూరు రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లాకలెక్టర్ వీక్షణ



పుట్టపర్తి. మేజర్ న్యూస్: - శ్రీ సత్యసాయి జిల్లాలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నూరు రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మండల విద్యాశాఖ అధికారులు,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో ఆదివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ లో సి మరియు డి గ్రేడ్ సాధించిన విద్యార్థులను 45 రోజులు మండల పరిధిలోని వసతి గృహాల్లో ఉంచి వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారి అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచుటకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రాల్లో ఉండే వసతి గృహాల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వారికి తగు శిక్షణ ఇప్పించవలసిందిగా ఆదేశించారు. డ్రా అవుట్స్, వసతి గృహాల్లో ఉండే సి గ్రేడ్ - డీ గ్రేడ్ విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల అంగీకారంతో వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ కు సంబంధించి ఎండ్లైన్ టెస్ట్ నిర్వహించుటకు సంసిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్ప, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రెడ్డి బాలాజీ, మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలల కన్వీనర్, మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ విగ్రహాల ప్రతిష్ట




గోరంట్ల, మేజర్ న్యూస్ : పంచాయతీ పరిధిలోని సిరగం వాండ్లపల్లిలో అంగరంగ వైభవంగా సీత రామ లక్ష్మణ హనుమాన్ విగ్రహాల ప్రతిష్ట జరిగింది. ప్రజల ఆధ్వర్యంలో వేద పండితులు పట్టణ పురోహితులు తారనాథ శర్మ మేఘనాథ శర్మ ఆధ్వర్యంలో ఆదివారం సీతా రామ లక్ష్మణ హనుమల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు జిఎం సురేష్ హాజరయ్యారు. వీరి ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వాగతం పాలకగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ట వేడుకల కార్యక్రమం మూడు రోజుల పాటు యజ్ఞాలు హోమాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శనివారం సుముహూర్తంలో ఆలయంలో కలశ గోపుర స్థాపన, సీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయ మూలవిరాట్లను అర్చకులు వల్లిస్తూ వేదమంత్రాలు శాస్త్రోపేతంగా నిర్వహించారు. అదేవిధంగా కలశ గోపురం సిరగం వాండ్లపల్లి గ్రామానికి చెందిన వెంకటరాముడు, మూలవిరాట్ విగ్రహాలకు పంచలోహాలతో ఏర్పాటు చేసిన తోరణం ఎర్రయ్య గారి పల్లి గ్రామానికి చెందిన కిష్టప్ప కుమారుడు రమేష్ సాయి దంపతులు సీతాదేవికి బంగారపు తాళిబొట్టు, గిన్నిబొట్టును సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుమార్ ఆలయంలో పెద్ద గంటను గోవర్ధన్ సేల్స్ ప్రొప్రైటర్ విరాళాలుగా ఇచ్చారు. అంతేగాక గ్రామస్థుల నుంచి సేకరించిన విరాళాలు ఆలయ నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తాదులకు పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, డైరెక్టర్ సోమశేఖర్, సర్పంచ్ సరోజ నాగేనాయక్, కార్యదర్శి నరేష్, మాజీ యంపిపి విద్య ధారిణి, పచ్చ అశోక్, వేణుగోపాల్, మహమ్మద్, రూషబదేవుడు, చాంద్ బాషా, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రాక్టికల్స్‌ను తనిఖీ చేసిన స్టేట్ అబ్సర్వర్ రమేష్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాష్ట్ర పరిశీలకులు రమేష్ కళాశాలలో తనిఖీ చేశారు. గదులను చాలా క్షుణ్ణంగా పరిశీలించి, నిర్వహణ తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎమ్. వనిత వాణి, ఎమ్ ఎల్ టి లెక్చరర్ మల్లికార్జున తదితరులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### విద్యుత్ కోసం

## రైతులు బోరు బావుల వద్ద ఎదురుచూపులు

### విద్యుత్ శాఖ అధికారులపై మండిపడుతున్న రైతులు

గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండలంలోని మందలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎస్ రాయపురం ఫీడర్ కు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతులు బోరు బావుల వద్ద పడిగాపులు కాస్తున్నారు విద్యుత్ శాఖ అధికారులు సమయం పాలన పాటించకపోవడంతో విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియకపోవడంతో రైతులు విద్యుత్ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లే లోగ విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు పై రైతులు మండిపడుతున్నారు విద్యుత్ సబ్ స్టేషన్లో నెలకొన్న సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు విద్యుత్ ను సక్రమంగా సరఫరా చేయకపోవడంతో రైతులు సాగుచేసిన పంటలు ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం వల్ల కరెంట్ సరిగా లేకపోవడం ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు మందలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో నెలకొన్న సమస్యని ఎందుకు పరిష్కరించడం లేదని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించకపోతే మందలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ముందు రైతులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపడతామన్నారు, రైతులు విజ్ఞప్తి మేరకు అన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరా సక్రమంగా నిర్వర్తించండి విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల స్పందించి రైతులకు నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేసి రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చూడాలని రైతులు విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

# పార్టీ బలోపేతానికే పంచాయతీ, మండల కమిటీలు

## వైకాపా ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బసవనపల్లి గ్రామ పంచాయతీ పరిధి ఆరోనపల్లి తండాల్లో మాజీ డీలర్ కృష్ణ నాయక్ ఇంటి ఆవరణంలో కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కే.శివరం పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ చిత్తయ్య నేతృత్వంలో కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. దీనికి మడకశిర నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప, నియోజకవర్గ పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల పరిశీలకులు వైసీ గోవర్ధన్ రెడ్డి, కోడి పల్లి కామరాజు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి కార్యకర్తలతో పంచాయితీ కమిటీని, అనుబంధ కమిటీలను ఎంపిక చేశారు. ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీకి మూల స్తంభాలు గ్రామ, పంచాయతీ, మండల కమిటీలను వారు తెలియజేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.



తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మోసపూరితమైనటువంటి హామీలు ఇస్తూ అధికారంలోకి వచ్చారని వారు పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని కార్యకర్తలకు గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది అంటే ప్రజలకు ఎలాంటి లాభం ఉండదని ఎందుకంటే ఏ కార్యక్రమం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తల జేబులోకి డబ్బులు నేరుగా వెళ్తాయని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహప్ప, బసవనపల్లి వైసిపి కన్వీనర్ శివకుమార్, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ రమేష్, నాయకులు నారాయణప్ప, దాసప్ప, హనుమంతునిపల్లి రంగప్ప, రంగప్ప, మధుసూదన్, సిద్దేష్, పరమేష్, నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వాసవి మాత చరిత్ర సాప్తహం ముగింపు కార్యక్రమం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి



ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర సాప్తహం ముగింపు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత చరిత్ర శ్రీ జ్ఞాన సరస్వతి శ్రీ వేంపల్లి అన్నాజీ రావు మనసుకు హత్తుకునేలా బహు సుందరంగా వర్ణించి భక్తులను పరవశింప చేశారు. అనంతరం ఆయనను ఆలే కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## శ్రీరాముల స్వామి దేవాలయం నిర్మాణం కోసం రూ.60 వేలు విరాళం అందజేసిన డీకే బాబు

**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని నూతన కాలువ పంచాయతీ ఎగువనిగ్గిడి నందు శ్రీ రాముల స్వామి దేవాలయం నిర్మాణానికి తలుపుల మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ చింతకుంట కృష్ణారెడ్డి (డికె బాబు) ఆదివారం రూ. 60 వేలు వారి స్వగృహం నందు నగదు అందజేశారు. శ్రీ రాముల స్వామి దేవాలయ



నిర్మాణానికి అడిగిన వెంటనే విరాళాన్ని అందజేసిన డీకే బాబుకు ఎగువ నిగ్గిడి ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆవుల వివేకానంద రెడ్డి, సర్పంచులు షేక్షావలి, పెద్ది నాయుడు, వైస్ సర్పంచ్ సురేంద్ర ,కోటి గంగినాయుడు, ఎర్రగొండ వీరాంజనేయులు, గుండె నరసింహనాయుడు, గుండె సురేంద్ర నాయుడు, చిన్న పోతుల చంద్రశేఖర్ నాయుడు, గుండె ప్రతాప్ నాయుడు, వీరమనాయుడు, హరి, గంగాధర, శ్రీనాథ్,కిరణ్ కుమార్, చలపతి నాయుడు, సాంబశివ నాయుడు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుత దాడిలో జింక మృతి..

### ఎల్లోటి గ్రామ పొలాల్లో కళేబరం లభ్యం భయాందోళనలో ప్రజలు

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పొలాల్లో జింక కళేబరం లభ్యమయింది.రైతుల వివరాల మేరకు ఆదివారం



ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం పొలాల వద్దకు వెళ్లగా అక్కడి పొలాల్లో చిరుత దాడిలో జింక మృతి చెందినట్లు రైతులు గుర్తించారు. చిరుతలు జింకను చంపితిని మిగిలిన కళేబరాలను అక్కడే వదిలి వెళ్లిపోయాయని మరియు పొలాల వద్దకు వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లాలంటే మనుషులపై ఎక్కడ దాడి చేస్తాయో అని చాలా భయంగా ఉందని ఇలాంటి ఘటనలు ఆవాసాల విధ్వంసం అడవులు నరికి వేతకు గుర్తై రోజురోజుకి అడవులు తగ్గిపోతూ ఉండడంతో గ్రామాలకు అతి చేరువలో ఉన్న పొలాల్లోకి మరియు జనావాసాల్లోకి వన్యప్రాణులు రావడం జరుగుతుందని రైతులు భయాందోళనతో ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై సంబంధిత అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**ఎన్ పికుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గంగినాయుడువారిపల్లి పరిసర ప్రాంతాలలో ఆదివారం పేకాట ఆడుతున్న7మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. పట్టుబడిన వారివద్ద నుంచి రూ.9,900 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేడు సోమవారం వారిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ ముత్యాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా తెదేపా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అర్హు లైన 19 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న 19 మంది లబ్ధిదారులకు19 లక్షల 50 వేల ఎనిమిది వందల రూపాయల విలువ గల చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు.





## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం కమిటీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శాంతినగర్ లో ఉన్న వేల్పుల జాహ్నవి తన చదువులో ఉత్తమ ప్రతిభ ఘనపరిచి ఎంబిబిఎస్ తృతీయ సంవత్సరం చదువుతోంది. ఈ అమ్మాయి ప్రతిభను దృష్టిలో ఉంచుకొని తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో ఆ విద్యార్థినికి రూ. 80,000లు ఆర్థిక సహాయాన్ని అందించారు.



ఈ సందర్భంగా విద్యార్థిని కమిటీ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం అధ్యక్షులు బండారు ఆదినారాయణ, ఉపాధ్యక్షులు దాసరి వెంకటేశులు (చిట్టి) మాట్లాడుతూ తొగట వీర క్షత్రియ సంఘం తరపున ఎన్నో రకాల సేవలను చేస్తున్నామని, ఇందులో వేల్పుల జాహ్నవి చదువులో మంచి ప్రతిభ కనబరిచి డాక్టర్ కోర్స్ చదువుతున్నందున, ఆ అమ్మాయిని ప్రోత్సహించేందుకే ఈ నగదును అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుట్లూరు రాజు, కోశాధికారి మద్దనరసింహులు, మాజీ అధ్యక్షులు మేకల అశ్వత్ నారాయణ, డైరెక్టర్ పుట్లూరు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై పల్లె సింధూర రెడ్డికు వినతిపత్రం అందజేత

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి తాలూకా రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్. సూర్య నారాయణ ఆదేశాల



మేరకు, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన, పుట్టపర్తి తాలూకా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ రెడ్డి, బివి రమణ వారి ఆధ్వర్యంలో వారికి రావలసిన పిఆర్సి మరియు డిఎలు సరెండర్ లీవులు అంతేకాకుండా వారికి రావాల్సిన 35వేల కోట్ల బకాయిల గురించి 7-2-2026వ తేదీన పుట్టపర్తి తాలూకా శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డికు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినయ్ మోహన్, జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రామాంజినేయులు, జిల్లా ఉపాధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెస్త రవి, తాలూకా అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, సెక్రటరీ బివి రమణ, వైస్ ప్రెసిడెంట్ యోగేష్, తాలూకా కార్యవర్గ సభ్యులు మరియు ఆర్ అండ్ బి జిల్లా అధ్యక్షులు జయరాం రెడ్డి, ట్రెజరర్ నాగరాజు, ఉద్యోగులందరూ పాల్గొనడం జరిగినది.

## భక్తిశ్రద్ధలతో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణోత్సవం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గుంజేపల్లి సమీపాన దాతలు, భక్తుల సహకారంతో నిర్మించిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయం లో అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామివార్లకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుంచి దేవాలయంలో గోపూజ, గంగపూజ, కౌండిన్య గణపతి పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాసనము,కలశారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్థానికులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి



పూజలు హోమాలు స్వామివార్ల కళ్యాణోత్సవాలలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలం పరిధిలోని హొన్నంపల్లి పంచాయతీ జంగాలపల్లి బస్టాండ్ లో ఆదివారం




మధ్యాహ్నం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు. హిందూపురం మండలం సూగురు గ్రామానికి చెందిన బాబు (28) హోండా డియో ద్విచక్రవాహనంలో అగ్రంపల్లికి వెళుతుండగా మడకశిర నుంచి కనగానపల్లి మండలానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనంలో ఎదురుగా ఢీకొన్నారు. బాబు కింద పడిన వెంటనే గుర్తుతెలియని వాహనం తలమీద వెళ్లడంతో తల ముక్కలయ్యింది అని పరిగి ఎఎస్ఐ బాలరాజు తెలిపారు. మృతదేహాన్ని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన లారీ

### 10 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు

### గాయపడిన వారిని పరామర్శించిన మంత్రి సవిత

**సోమందేపల్లి ,మేజర్ న్యూస్ :** పెనుకొండ మండలం గుట్టూరు వద్ద ఆదివారం ప్రయాణికులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు ను లారీ ఢీకొట్టింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పెనుకొండ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి సవిత హుటాహుటిన ఆసుపత్రికి చేరుకొని గాయపడిన ప్రయాణికులను పరామర్శించారు. అలాగే బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులకు మంత్రి ఆదేశించారు.





# వేడుకగా ఏటి గంగమ్మ తిరునాళ్లు


పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

## పోటెత్తిన భక్తులు... పెన్నా నదిలో పుణ్యస్నానాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాఘ మాసం మూడో ఆదివారాన్ని పురస్కరించుకుని వేలాదిగా భక్తులు తరలివచ్చి పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి తరించారు. మండల పరిధిలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపాన పెన్నా నదిలో ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్లు వేడుకగా నిర్వహించారు. పెన్నహోబిలం దేవాలయ కార్య నిర్వహణ అధికారి సిఎన్ తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యుల ఆధ్వర్యంలో పెన్నా నది ఒడ్డున సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా ఆచరించారు. ఆలయ నిర్వాహకులు నది ఒడ్డున కొలువైన ఏటి గంగమ్మ అమ్మవారి ఉత్సవ మూర్తిని పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తిని విశేషంగా తరలివచ్చిన భక్తజన సందోహం నడుమ అక్కడే ఉన్న సత్యనారాయణ స్వామి కట్ట వరకు బాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం అక్కడ నుంచి ఏటి గంగమ్మ అమ్మవారిని ఆలయానికి చేర్చారు. మాఘమాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భక్తులు పెన్నా నదికి పెద్ద ఎత్తున తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి ఏటి గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఏటి గంగమ్మ తిరునాళ్లను పురస్కరించుకొని పెన్నా నది ఒడ్డున పెద్ద ఎత్తున గాజులు, బొమ్మల అంగళ్ళు, చిన్నపాటి దుకాణాలు ఏర్పాటు కావడంతో వ్యాపారాలు జోరందుకున్నాయి. మాఘ మాసం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు వేలాదిగా తరలివచ్చారు. తిరునాళ్లలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అర్బన్ సీఐ మహానంది, ఎస్సై జనార్ధన్ నాయుడు ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నహోబిలం దేవాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.


పెన్నా నది ఒడ్డున కొలువైన ఏటి గంగమ్మ అమ్మవారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## బూదగవి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణ స్వామి వారికి విశ్వావసు నామ సంవత్సరం మాఘ మాసం భాను సప్తమి ఆదివారం సందర్భంగా ఆలయ అర్చకులు ప్రకాష్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ చత్ర గుడి చిరంజీవి, ప్రతినిధి మహేంద్ర గౌడ్ పర్యవేక్షణలో అర్చకులు ప్రకాష్ స్వామి వేకువ జామునే ఆదిత్యుని మూలవిరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించి, అనంతరం తైలాభిషేకం, పుష్పాలంకరణ, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు స్వామి దర్శనం భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సూర్యనారాయణ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు స్వామి ప్రసాదాలను అందజేశారు. సూర్య భగవానుని దర్శనార్థం అనంత ఉమ్మడి జిల్లా నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. బూదగవి అతి పురాతన దేవాలయంగా పేరొందిన సూర్య దేవాలయంలో ఆదిత్యుని ఆదివారం రోజు సూర్యోదయానికి ముందు దర్శించుకుని స్వామివారికి తైలాభిషేకం నిర్వహించి, విశేష పూజలు ఆచరిస్తే ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ప్రతి ఆదివారం బూదగవి సూర్య దేవాలయానికి వందల సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఆదిత్యున్ని దర్శించుకుంటారు. అక్కడే కొలువైన మహా శివుని భక్తులు దర్శించుకుని రుద్రాభిషేకం నిర్వహించి, స్వామి ఆశీర్వచనం తీసుకోవడం ఇక్కడి ఆనవాయితీ.

## జీవో నెం.23,28 ప్రకారం కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్ధీకరించండి..

- మంత్రి సవితమ్మను కోరిన గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయులు...
- తప్పకుండా న్యాయం చేస్తాం: సవితమ్మ హామీ



**రామగిరి మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల అతిథి ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉద్యోగులుగా పరిగణించేలా తమ వంతు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ హామీ ఇచ్చారు. మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.రవిచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పలువురు అతిథి ఉపాధ్యాయులు ఆదివారం పెనుగొండ లోని మంత్రి సవితమ్మ క్యాంపు కార్యాలయంలో కలసి వినతిపత్రం సమర్పించారు.మంత్రి సవితమ్మ మాట్లాడుతూ బీసీ గురుకుల పాఠశాలల అతిథి ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన మంచి విద్యా బోధన అందిస్తూ ఇతరులకు మార్గదర్శకులుగా మారుతున్నారని ఆమె కితాబిచ్చారు. మీ అందరికీ ఉద్యోగ భద్రతలో భాగంగా కాంట్రాక్టు ఉద్యోగులుగా తీసుకురావడమే లక్ష్యంగా తమ వంతు కచ్చితంగా సహకరిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ జి.రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ దాదాపు 10 సంవత్సరాలుగా గురుకుల పాఠశాలలో అతిథి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు . అతిథి ఉపాధ్యాయులను కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా క్రమబద్ధీకరించేందుకు అప్పట్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు జీవో నెంబర్ 23, 28 తీసుకొచ్చారన్నారు. ఈ జీవోల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 800 మందిని కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా వెళ్లేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 110 జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు ఉండగా ఇందులో 65 పాఠశాలలకు కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా తీసుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 23 జీవో నెంబర్ ప్రకారం 715 పోస్టు 28వ జీవో నెంబర్ ప్రకారం 85 పోస్టు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి..రవిచంద్ర యాదవ్ తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు స్వాతి, భార్గవి, శ్రీవిద్య,అవీలా, అక్కమ్మ, బి.రవి, నాగరాజు, జిత్తానాయక్, రవీంద్ర, రామకృష్ణ, హేమ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### అతిథి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవిచంద్ర యాదవ్..



ఉద్యోగ భద్రత కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా సవితమ్మ ప్రత్యేక బాధ్యత తీసుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మంత్రి సవితమ్మ గారి సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో తాము కాంట్రాక్టు ఉద్యోగులుగా అవతరిస్తామనే నమ్మకం ఉందన్నారు. మా కుటుంబాలకు వెలుగులో నింపుతున్న కూటమి ప్రభుత్వానికి మేం ఎంతో రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేస్తున్నాము.




## నీటికోసం విద్యార్థుల తిప్పలు

- బోరు మోటారు మరమ్మత్తుకు గురై నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు



**కదిరి, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో ఉన్న బోరు మోటారు మరమ్మత్తుకు గురికావడం.. కనీసం మరుగుదొడ్లకు వెళ్లడానికి కూడా విద్యార్థులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొంది. నీటి సమస్యను తీర్చాలని కోరినా మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. పట్టణంలోని నిజాంవలీ కాలనీలోని మున్సిపల్‌ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో దాదాపు100 మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. పాఠశాలలో ఉన్న బోరుమోటారు మరమ్మత్తుకు గురైంది. దీంతో పాఠశాల విద్యార్థులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. మున్సిపల్ అధికారులు, పాలకపక్షం పట్టించుకోకపోవడంతోసమస్య మరింత జఠిలంగా మారింది. కనీసం పాఠశాలలో బోరు మోటారురిపేరీకొచ్చి నెలలు కావస్తున్నా పాలకులు ఎందుకు స్పందించరంటూ తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎలాగో మధ్యాహ్న భోజనంకు నీటిని ప్రైవేటు ట్యాంకర్ల వద్ద కొనుగోలు చేయడం జరుగుతోందని, మిలిగిన అవసరాలకు నీరు లేకుంటే ఎలానంటూ తల్లిదండ్రులు వాపోతున్నారు. నీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరిష్కారం చూపుతారని తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. పాఠశాల విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం క్లీన్ చేయడానికి ఆయా లేదని,పాఠశాలకు ఆయాను సైతం నియమించాలని కోరుతున్నారు.

# సైన్స్ ప్రయోగాలే శాస్త్రీయ అభివృద్ధికి పునాది

## మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు చేసే వినూత్న సైన్స్ ప్రయోగాలే శాస్త్రీయ అభివృద్ధికి పునాది అవుతుందని మాజీ ఎమ్మెల్సీ,జెవివి రాష్ట్ర గౌరవ సలహాదారు డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు.జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సంగమేష్ నగర్ లో గల జెవివి ఆఫీసోల్ రాష్ట్రస్థాయి యురేకా సైన్స్ ఎక్స్ పో-2026 , ఇతర అంశాలపై చర్చ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గేయానంద్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్న అనుభవం మనకు ఉందని,అందులో భాగంగానే విద్యార్థులలో సైన్స్ ప్రతిభా పాటవాలను వెలికి తీయాలనే ఉద్దేశంతో యురేకా సైన్స్ ప్రయోగాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.విద్యార్థులు వినూత్నంగా ఆలోచించి సైన్స్ ప్రయోగాలు చేయడం ద్వారా జ్ఞానాన్ని సంపాదించడంతోపాటు కొత్త పద్ధతులు కనుగొంటారని అన్నారు.నేడు పాఠశాల స్థాయిలో పిల్లలు చేసే ఈ ప్రయోగాలే భవిష్యత్తులో వారు రాణించడానికి ఎంతో ఉపయోగపడతాయని ఆయన తెలియజేశారు.ఎటువంటి ఖర్చు



లేకుండా లో కాస్ట్-నో కాస్ట్ తో విద్యార్థులు చేసే ప్రయోగాలు వారిలో ప్రత్యేకమైన ఆలోచనలను రేకెత్తిస్తాయని జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.ఆదిశేషు అన్నారు. 8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు వ్యక్తిగతంగా కానీ,గ్రూపుగా కానీ ఏర్పడి ప్రయోగం చేసి వాటిని వీడియో ద్వారా రాష్ట్ర కమిటీకి పంపించాలని మార్చి 8న చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేయాలని జిల్లాలోని ప్రతి స్కూలు నుండి విద్యార్థులు ఈ యురేకా సైన్స్ ప్రయోగ పోటీలలో పాల్గొనేలా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం యురేకా సైన్స్ ఎక్స్ పో పోస్టర్లను విడుదల చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.పి.చిత్తప్ప,కె.వీరరాజు కోశాధికారి మహమ్మద్ జిలాన్,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు,సమతా నాయకులు కె.నాగరత్న జెవివి నగర అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్ రెడ్డి,తిరుపాల్ నాయకులు రామిరెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యాలు, ప్రసాద్,రాఘవేంద్ర,తిప్పేస్వామి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జనసేనపార్టీ లోకి చేరిక

## పార్టీ కండువా వేసి ఆహ్వానించిన జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇంచార్జీ భైరవ ప్రసాద్ సమక్షంలో కుమ్మరవాండ్లపల్లి , కదిరి పట్టణ పరిధిలో పలువురు యువకులు అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలు , సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా భైరవ ప్రసాద్ మాట్లాడుతూ అతి సామాన్యులకు సైతం రాజకీయాల్లో ప్రోత్సహించాలని యువతకు , మహిళ లకు, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పెద్దపీట వేస్తూ జనసేన పార్టీని 2014 లో స్థాపించడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు పవన్ కళ్యాణ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం , ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు సైతం అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ,తెలుగుదేశం పార్టీ,భారతీయ జనతా పార్టీ ఎన్ డి ఏ కూటమిగా ఏర్పడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను , అభివృద్ధి ని ప్రజల్లోకి మరింత చేరువ చ చేయడానికి కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో సురేష్, బాబా సాబ్ , నాగార్జున, మహమ్మద్ రఫీక్, షాజహాన్, శివకుమార్ , లోకేష్ ,ఉమర్ ఫరూక్, రామాంజనేయులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చలపతి, లక్ష్మణ్, రవికుమార్, చిన్నపరెడ్డి అంజిబాబు రాజేంద్రప్రసాద్, రవీంద్ర, గంగరాజు, అంజి, రాజారామ్ తదితరులు పాల్గొ న్నారు.

# అనాథ వృద్ధాశ్ర మానికి 50 బస్తాల బియ్యం వితరణ చేసిన పాతబాలాజీ యాజమాన్యం

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అన్నపదానికి నిదర్శనంగా మండల కేంద్రంలోని పాత బాలాజీ విద్యాసంస్థల అధినేత పోలే స్వర్ణలత, వెంకటరెడ్డిలు 50 బస్తాల బియ్యంను తెలంగాణ రాష్ట్రం యాదగిరి భువనగిరి జిల్లాలోని అమ్మనాన్న అనాథ ఆశ్రమానికి వృద్ధులకు అన్నదానికై కార్యక్రమానికి వితరణ చేశారు. దీంతో పలువురు పాత బాలాజీ విద్యాసంస్థల అధినేతలను అభినందించారు. తెలంగాణ రాష్ట్రం యాదాద్రి భవనగిరి జిల్లా అనాథాశ్రమానికి వెళ్లి వృద్ధులతో గడిపి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని తమ దాతృత్వాన్ని చేశారు. ఆశ్రమంలో గడిపిన మధుర క్షణాలు తమకుఎంతగా నో సంతోషం కల్పించినట్లు వివరించారు.





# ఎనుములవారిపల్లిలో గ్రామసభ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం మండల పరిధిలోని ఎనుములవారిపల్లిలో పాసు పుస్తకాల పరిశీలన, నమోదులపై గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల సర్వే పూర్తయిన గ్రామాలలో అందించనున్న నూతన ఈ పాసుపుస్తకాలలో ఏమైనా పొరపాట్లు, మార్పులు, చేర్పులు అవసరం ఉన్న వాటిని సరిదిద్దడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అందులో భాగంగానే ఈ గ్రామ సభ నిర్వహించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. పాసుపుస్తకాల ప్రక్రియలో ఏదేని పేర్లు మార్పు ఉన్న, విస్తీర్ణం, హద్దులు తేడాలు ఉన్న, పేర్లు తప్పుగా నమోదైన సంబంధిత రైతులు తమ దృష్టికి తేవాలని వాటిని క్రమబద్ధీకరించి నూతన పాసుపుస్తకాలు అందివ్వడం జరుగుతుందని రెవెన్యూ అధికారులు తెలిపారు.

# నూతన గృహప్రవేశ అగ్రికల్చర్ స్టేట్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి



**ఓడి చెరువు, మేజర్ న్యూస్:** మండలంలోని మహమ్మదాబాద్ క్రాస్ లో నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు అగ్రికల్చర్ స్టేట్ మిషన్ డైరెక్టర్ బంగారు కృష్ణమూర్తి పాల్గొన్నారు. అనంతరం నూతన గృహ ప్రవేశంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో.వాల్మీకి సంఘం జి.వెంకటస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శిసోము, మండల ప్రధాన కార్యదర్శి, నాగవేణి, రాయల సీమ జిల్లా అధ్యక్షులు కె రామ్మోహన్, మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రమణప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ, మలకవారిపల్లె సూరి, సున్నంపల్లి తిప్పన్న, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# వైసిపి కన్వీనర్ మరియు ఎంపీపీలకు తిమ్మారెడ్డి ఘన సన్మాన సత్కారం..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం చందకచర్ల గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి ఇటీవల సత్య సాయి జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా..తిమ్మారెడ్డి.ఎన్నికకు తమ వంతు సహాయ సహకారాలు అందించి అహర్నిశలు పాటుపడుతు పార్టీ బలోపేతం కోసం అడుగులు వేస్తున్న వైసీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి,ఎంపీపీ కవిత సత్యనారాయణరెడ్డిలను వారి స్వగ్రామం మడకశిర మండలం.హెచ్,ఆర్,పాలెం.నందు యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ తిమ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మాన సత్కారాలతో శుభాకాంక్షలు తెలియజేశాడు.ఈ సందర్భంగా..ఇరువురు మాట్లాడుతూ..తిమ్మారెడ్డి జిల్లా యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం మాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా..పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పెద్ద మనసుతో తారతమ్య భేద భావాలు లేకుండా ప్రతి నాయకుడిని కార్యకర్తను ప్రజలను సమానత్వంతో చూస్తున్న జగన్మోహన్ రెడ్డికి మరియు వైసిపి సీనియర్ నాయకులకు పెద్దలకు పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వారు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో వీరితోపాటు స్థానికులు దివాకర్ జయరాం తదితరులు పాల్గొన్నారు.



# ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ లో ఇద్దరికి చోటు

## - రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అశోక్, ఆడిట్ కమిటీ మెంబర్ గా బి కే ముత్యాలు





**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా నుంచి ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ లో ఇద్దరికీ చోటు దక్కింది. ఫిబ్రవరి 7, 8 తేదీలలో విజయవాడలో జరిగిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శ్రీ సత్య జిల్లా నుండి రాష్ట్ర కమిటీ లో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోనంకి అశోక్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బి కే ముత్యాలప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీ సత్య సాయి జిల్లా నుండి రాష్ట్ర కమిటీలో ఇద్దరికీ అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర సంఘానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సత్యసాయిజిల్లా నుంచి ఇద్దరికీ అవకాశం లభించడం పట్ల ఆ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడూరు శ్రీనివాసులు, ఆర్ చంద్ర, జిల్లా గౌరవ అధ్యక్షులు త్రిమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు బలరామ్, రవీంద్ర రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ వాసుకుమార్,రవికుమార్, ధర్మవరం మండల పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివానంద, ఈశ్వరయ్య, గోపి, అంజి, దుర్గాప్రసాద్, రామక్రిష్ణ,రామాంజనేయులు, హరి, గోపాల, శేష, రాఘవేంద్ర, కుల్లాయిరెడ్డి, చంద్ర, రఫీ, నాగేంద్ర, షబ్బీర్ తదితరులు హర్షం వ్యక్తం చేసారు. తమపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో బాధ్యతలు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కేవలం పదవులకు పరిమితం కాకుండా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటూ తమ వంతు కృషి చేస్తామని కోనంకి అశోక్ కుమార్, బీకే ముత్యాలప్ప లు పేర్కొన్నారు.



# వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామికి ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్:** వైయస్సార్ సిపి పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, వై ఎస్ ఆర్ సి పి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆశీస్సులతో వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా నీలకంఠాపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తిప్పేస్వామిని పార్టీ అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం నీలకంఠాపురం గ్రామంలోని తిప్పేస్వామి నివాసం వద్ద కుటుంబ సభ్యులను వైకాపా నాయకులు శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లాయర్ రంగదామయ్య, పోలీస్ జై రామయ్య, డి ఆర్ డి ఎ సి సి నాగరాజు, చిక్క నరసింహయ్య జయరామయ్య, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, హరేసముద్రం వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ,పట్లగ వైఎస్ఆర్సిపి నాయకులు ఎస్. బాబు, బులసముద్రం ఓబులేష్, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట ప్రకారమే రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 11 నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో... ఎస్సీ, ఎస్టీల సంపూర్ణ అభివృద్ధికి... 2013లో చేసిన ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారమే రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయింపు చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సర వార్షిక బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన.. ఎస్సీ ,ఎస్టీల సంపూర్ణ అభివృద్ధికి.. వేల కోట్ల రూపాయలు తక్కువగా కేటాయింపులు జరిగాయనీ గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం లక్ష్యాలైన కేటాయింపులైన బడ్జెట్ ను వంద శాతం ఖర్చు పెట్టాలని, కేటాయింపులు చేసిన బడ్జెట్ మొత్తాన్ని ఎస్సీ ఎస్టీల వర్గాలకు మాత్రమే ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ లోని ఎస్సీ ,ఎస్టీ వర్గాలకు చెందిన 36 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు అభివృద్ధికి నిధులు కేటాయింపులు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు జయప్రకాష్ పాల్గొన్నారు.

# నేడు వైసిపి అనుబంధ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలి

**నల్లమాడ,మేజర్ న్యూస్ :** పుట్టపర్తి నియోజక వర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త, మాజీఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు సోమవారం అందుబాటులో ఉండాలని మండల కన్వీనర్ చిట్టిబాల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పొరకలరమణ, నాగరాజునాయుడు, సిద్దార్థ తెలిపారు. గ్రామ కమిటీలుగా నియమితులైన వారివివరాలు ఉంచుకోవాలని సూచించారు. సోమవారం 9 ఉదయం పులగంపల్లి, 10 గంటలకు దోన్నికోట, 11 గంటలకు, మసకవంకపల్లి, 12 గంటలకు కురుమాల, 1గంటకు నల్లమాడ గ్రామ కమిటీ అనుబంధ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## రెండోసారి ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా గౌని పాతిరెడ్డి



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** విజయవాడలో ఈ నెల 7,8 తేదీల్లో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో గౌని పాతిరెడ్డి రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా రాచంరెడ్డి మాధవి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు, మండల నేతలు గౌని పాతిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఇద్దరికి రాష్ట్రస్థాయి పదవులు లభించడంపై ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి పదవులు మరెన్నో అవరోదించాలని వారు ఆకాంక్షించారు.

## దేశవ్యాప్త కార్మికుల సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్:** ఈనెల 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బ్రదర్స్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సురేంద్ర చౌదరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి పాల్గొన్న కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభు త్వం కార్పొరేటు, ప్రైవేటు కొమ్ముగాస్తు కార్మిక లోకాన్ని మరింత బానిసలుగా మార్చే కుట్రకు తెరలేపారని, అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాల నుంచి ఉన్న కార్మిక చట్టా లను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లు ను తెచ్చి కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు ఊడిగం చేసే పద్ధతుల్లో మోడీ ప్రభుత్వం వివరిస్తుందని ఆరోపించారు.ఇప్పటికే అనేక రంగాలు నిర్వీర్యం చేసి కార్పొరేట్ చేతుల్లో పెడుతున్నాడని, కార్పొరేట్ లో లక్షల కోట్లకు అధిపతి అవుతున్నారు తప్ప కార్మికులు కార్మికులు గానే ఉంటున్నారని విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని అమలు చేస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారని, కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేస్తున్నారని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం 26000 ఇవ్వాలని ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం కూడా అమలు పరచకుండా వెట్టి చాకిరి చేయించుకుం టున్నారన్నారు. ఈనెల 12న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికుల పెద్ద సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, ఉప కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి బాబు, ఆర్గనైజింగ్ కార్యదర్శి మధు నాయక్ పాల్గొన్నారు.






## ఐ ఆర్ వెంటనే ప్రకటించాలి

### ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సురేంద్ర

**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 శ్రీ సత్యసాయి జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సత్యసాయి జిల్లా ఏపీటీఎఫ్ 1938 జిల్లా ప్రధాన కార్య దర్శి కాలువ సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అయినా ఉద్యోగులు, ఉపాధ్యాయుల జీతాలు జీవితాల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. 2023 జూలై 1 నాటికి అమలు కావాల్సిన నూతన పిఆర్సి నేటికీ కమిషన్ నియమించలేదని, గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. బోధనేతర కార్యక్రమాలు, అభ్యసనకు ఆటంకంగా మారుతున్నాయి. ఆ శాస్త్రీయ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే కార్యక్రమం అలాగే ఉండి పోయిందన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల వేలాది కోట్ల రూపాయల బకాయిలు నేటికీ పెండింగ్లోనే ఉన్నాయి తెలిపారు. 2003 డీఎస్సీ ఉద్యోగ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ వర్తింప చేసే కేంద్ర మెమో నెంబర్ 53 ,దేశంలో చాలా రాష్ట్రాలు అమలు చేసిన ఈ రాష్ట్రంలో నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, విద్యాశాఖలో అసంబద్దాలను తొలగించాలని, అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, సత్య సాయి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి గాజుల నాగరాజు, ఉపాధ్యక్షులు పకీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కామలాపురంలో యువకుడి ఆత్మహత్య

### కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబ శివారెడ్డి



**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కామలాపురం గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు చిదంబర్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి (22) తోటలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ విషయం తెలుసుకున్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబ శివారెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యం చెప్పారు.ఈ ఘటన పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి గోడ పోస్టర్ల ఆవిష్కరించిన ఆలూరు సాంబ శివారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి 287వ జయంతి ఉత్సవాల పోస్టర్లను వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి , ఆదివారం తన నివాసంలో గిరిజన సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్ నాయక్, అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ నాయకుడు ఎం. శ్రీనివాస్ నాయక్ , వైసీపీ యువ నాయకుడు ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి పాల్గొన్నారు.ఈ నెల 13 14 15 తేదీల్లో పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు జరగనున్నాయని, ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వెంకటేష్ నాయక్, సోముల నాయక్, దనుంజయ నాయక్, సీన నాయక్, గిరిజన నాయకులు తదితరులు పోస్టర్ల ఆవిష్కరణలో పాల్గొన్నారు.



## త్రాగునీటి సమస్య తీర్చిన టిడిపి నాయకులు..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల ఆముదాల గొంది గ్రామంలో కొద్ది రోజుల నుండి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గమనించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,గోపాల్ రెడ్డిలు, స్థానిక తెలుగుదేశం నాయకులతో కలిసి సమస్యను మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ లు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి చొరవతో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బోరు బావికి సంబంధించిన సామాగ్రితో మరమ్మత్తులు పూర్తి చేయించి త్రాగు నీటి సమస్య ను తీర్చడం జరిగినది.ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు బీసీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.





# ఏ వయసులోనైన ఫిట్స్ రావచ్చు

## అంతర్జాతీయ ఎపిలెప్సి దినోత్సవం



డా. పి. కార్తీక్ రెడ్డి
కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్
కిమ్స్ సవీరా, అనంతపురం

**అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 08:** ఎపిలెప్సి ( మూర్ఛ లేదా వాయి జబ్బు) గురించి ఇప్పటికీ ప్రజల్లో అనేక అపోహలున్నాయి, వారిని ప్రత్యేక దృష్టితో చూస్తారు. వైద్య విజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది,ఫిట్స్ నియంత్రణకు ఎన్నో మందులు అందుబాటులో ఉన్నాయి మరియూ చికిత్స చేస్తే మెరుగైన ఫలితాలుంటాయి. మందులతో తగ్గని ఫిట్స్ కు సర్జరీ ద్వారా కూడా నయము చేయవచ్చు. ప్రతి సంవత్సరమూ అంతర్జాతీయ ఎపిలెప్సి దినోత్సవం జరుపుతారు, దీని ఉద్దేశం ప్రజలలో అవగాహన కల్పించటం.

ఈ జబ్బు ఉన్న స్త్రీలు పెళ్లిల్లు చేసుకోవచ్చు. మందులు వాడితే జబ్బు కంట్రోల్ లో ఉంటుంది. గర్భిణిగా ఉన్నప్పుడు ఫిట్స్ మందులు వాడొచ్చు. దీని వల్ల తల్లికీ, బిడ్డకు ప్రమాదం ఉండదు, అయితే కొన్ని రకాల మందులను ఈ సమయం లో మార్చవలసి ఉంటుంది, కావున నరాల వైద్య నిపుణులను కలవటం మంచిది.

మూర్ఛ(ఎపిలెప్సీ/ఫిట్స్) ప్రతి 1000 మందిలో నలుగురికి ఉంటుంది. ఇది ఏ వయుసులోనైన రావచ్చు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు రావచ్చు. కానీ చాలా సాధారణంగా ఇది రెండేళ్ల వయసులోపు, ఆ తర్వాత 50, 60 ఏళ్లు పైబడిన వారిలో వస్తుంది. మధ్య వయసులో రావడం తక్కువే. మూర్ఛ మొదలైన తర్వాత వీరిలో నియంత్రణ లేకపోవడం వల్ల దీర్ఘకాల ఎపిలెప్సీతో ఏళ్లతరబడి బాధపడుతుంటారు.

### ఫిట్స్ ఎలా వస్తుంది..

మొదడులోని ఒక బాగంలో అవసరానికి మించి విద్యుత్శక్తి ఉత్పత్తి అవడం వల్ల ఫిట్స్ వస్తాయి. ఇలా ఉత్పత్తి అయిన విద్యుత్ ఏ భాగం నుంచి ఎక్కడికి వస్తుంది అనేదాన్ని బట్టి రోగికి లక్షణాలు మొద లవుతాయి.

### మెదడు ఎదుగుదలలో లోపం ఇంకో కారణం.

కొంత మందిలో ఒక భాగంలో లేదా రెండు నుంచి మూడు మిల్లీ మీటర్లు లేదా సెంటీమీటర్ భాగంలో ఫిట్స్ ఉండొచ్చు. కొన్నిసార్లు మొదడు అర్ధ భాగం లేదా మొత్తం మొదడులో అసాధరణ పరిస్థితి ఉండొచ్చు. పిల్లల్లో వచ్చే నియంత్రించలేని ఫిట్స్ కి ఇదొక కారణం. ఇక పెద్దవారిలో ఫిట్స్ కు కారణం మొదడులోని కణితు లు మరియు ఇన్ఫెక్షన్స్ అనగా టిబి , న్యూరో సిస్టిసర్కోసిస్ మొదలగునవి.

### జన్యుపరమైన కారణాల వల్ల కూడా ఫిట్స్ రావచ్చు.

చిన్నప్పుడు జ్వరంతో ఫిట్స్ వస్తాయి వీటిని ఫెబ్రైల్ సీజర్స్ అంటారు ఇవి సాధారణంగా 6 సంవత్సరాల తరువాత ఆగిపోతాయి. ఫిట్స్ లో రకాలు:ఎవరైనా కాళ్లు, చేతులు కొట్టుకుంటూ కిందపడిపోతేనే వారు ఫిట్స్ తో బాధపడుతున్నారు అని అనుకుంటాం, ఇలా అందరికీ జరగదు. ఫిట్స్ లక్షణాలు భిన్నంగా కూడా ఉంటాయి..

### కాంప్లెక్స్ పర్టియల్ సీజెర్స్

ఉన్నట్లుండి చేస్తున్న పని ఆపి 20 నుంచి 30 సెకన్లు బొమ్మాలా ఉంటారు. ఈ సమయంలో వీరిని పలకరించినా మాట్లాడరు. ఏమైందని అడిగితే నాకేమైందని ఎదురు ప్రశ్న వేస్తారు, వారికి ఏమీ గుర్తుండదు. ఆ సమయంలో వీరు చేతులు నలపడం, మింగినట్లు చేయడం, మూతి చప్పరించడం చేస్తుంటారు. చూసే వారికి ఎందుకిలా చేస్తుంటారు అని అనుకుంటారు. కానీ ఫిట్స్ అని తెలుసుకోలేరు. ఇలా అస్తమానం చేస్తుంటే ఫిట్స్ అని గుర్తించాలి. ఈ తరహా ఫిట్స్ ని కాంప్లెక్స్ పర్టియల్ సీజెర్స్ అంటారు, ఇలా ఉన్నవారు వెంటనే డాక్టర్ గారిని సంప్రదించాలి.

### ఆబ్సెన్స్ ఫిట్స్:

చేస్తున్న పనిని ఆపేసి తదేకంగా చూస్తూ ఉండిపోవడం. నాలుగేళ్ల నుంచి 10 ఏళ్ల వయసు పిల్లల్లో ఇది సాధారణం. స్కూల్లో టీచర్ చెబుతుంటే పిల్లలు రాస్తూ రాస్తూ ఆకస్మాత్తుగా రాయం ఆపేస్తారు, 10 నుంచి15 సెకన్లు ఆపేసి మళ్లీ రాయడం మొదలుపెడుతారు. ఇలా రోజుకు 20 నుంచి 30 సార్లు ఒక్కోసారి వందసార్లు కూడా అవుతుంది. ఈ రకం ఫిట్స్ మందులతో బాగా తగ్గుతుంది. టెంపరల్ లోబో ఎపిలెప్సీ ఈ జబ్బు మందులతో తగ్గే అవకాశం తక్కువ. ఉన్నట్టుండి ఉలికిపడుతారు. చేతుల్లో వస్తువులు పడేస్తారు.

లిఫిట్స్ వ్యాధిని నిర్ధారించడం ఎలా:లి

ఫిట్స్ వచ్చిన వారికి చాలా మంది ఇఇజి పరీక్ష చేస్తారు. ఇఇజిలో తల పై వైర్లు పెట్టి కంప్యూటర్ ద్వారా రికార్డ్ చేస్తారు. అసాధారణ విద్యుత్ శక్తి ఏ భాగం నుంచి వస్తుందో కనుక్కుంటారు.

**మొదడు స్కానింగ్:** ఎంఆర్ఐ (మాగ్నటిక్ రెసినెన్స్ ఇమేజింగ్) స్కాన్ ఎపిలెప్సీ ప్రోటోకాల్. వంద మంది ఫిట్స్ రోగులకు మందులతో చికిత్స చేస్తే 60 మందికి తగ్గుతుంది. అంటే మందులతో ఫిట్స్ నియంత్రణలో ఉంటుంది. చాలా మందికి ఫిట్స్ మూడేళ్లు, ఐదేళ్లు మందులు వాడితే ఇక తగ్గిపోతుంది అనే అపోహతో ఉంటారు. వందలో 10 నుంచి 15 శాతం రోగుల్లో ఐదారేళ్లు మందులు వాడితే తగ్గించి ఆపేసే అవకాశముంటుంది. మిగితావారు జీవితాంతం మందులు వాడాల్సిందే. మందులు వాడటం ఫిట్స్ నుంచి రక్షణ కోసమని గుర్తించాలి. బయట రోడ్డు మీద నడుస్తునప్పుడు, వంట చేస్తునప్పుడు, ఇతర ప్రదేశాల్లో పని ప్రాంతాల్లో ఫిట్స్ వచ్చినప్పుడు కలిగే ప్రమాదాన్ని నివారించడం, ఫిట్స్ తీవ్రతను తగ్గించడం మందుల ముఖ్య ఉద్దేశ్యం. ఐదేళ్ల తర్వాత ఫిట్స్ కంట్రోల్లో ఉంటే మందుల మోతాదును తగ్గిస్తారు.

**ఎపిలెప్సి సర్జరీ:** మందుల వల్ల తగ్గని ఫీట్స్ వ్యాధికి ఆపరేషన్ చేస్తారు. ఈ సర్జరీ 30 ఏళ్ల క్రితమే మొదలైంది. ఈ సర్జరీకి టీం వర్క్ చాలా కీలకం. న్యూరాలజిస్ట్, న్యూరో సర్జన్, ఎంఆర్ఐ నిపుణులు, న్యూక్లియర్ మెడిసిన్ నిపుణులుంటారు.

**సర్జరీ రకాలు:** 80శాతం కేసుల్లో టెంపరల్ లోబో ఎపిలెప్సీ చేస్తారు. వీరిలో మంచి ఫలితాలు ఉంటాయి. ఉద్యోగాలు చేసుకోవచ్చు. పెళ్లిళ్లు చేసుకోవచచు. పిల్లల్ని కనవచ్చు.

**లీజనెక్టమీ:** బ్రెయిన్లో ఎక్కడా తేడా ఉంది తెలుసుకొని కార్డికల్ స్టిమ్యులేషన్ చేసి తీసేస్తారు.

**హెమిస్పరెక్టమీ:** చిన్నప్పటి నుంచి కాళ్లు చేతులు బలహీనంగా ఉండి, ఫిట్స్ వస్తుంటే ఈ ఆపరేషన్ చేస్తారు.

## పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా రోటరీ క్లబ్ ముఖ్య లక్ష్యం

### అధ్యక్షులు నాగభూషణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని క్లబ్ అధ్యక్షుడు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి, క్యాంపు చైర్మన్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్యసాయి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో పేద ప్రజలకు కంటి ఆపరేషన్ లతో పాటు కంటి అద్దాలు కూడా పంపిణీ చేయడం మాకెంతో తృప్తితో పాటు సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నేటి ఈ కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు బి వెంకటప్ప, కీర్తిశేషులు బి చెన్నమ్మ జ్ఞాపకార్థం బి రాజేశ్వరి వారు కుటుంబ సభ్యుల దాతృత్వంతో నిర్వహించడం జరిగిందని తెలిపారు. దాతల సహాయ సహకారములతోనే ప్రతినెల ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా దాతలను ఘనంగా సత్కరిస్తూ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 93 మంది కంటి రోగులు పాల్గొనగా, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్ ప్రేరణ కంటి వైద్య చికిత్సలను అందించిన తర్వాత 63మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా రోటరీ క్లబ్ వివిధ రకాల సేవలను కూడా అందిస్తున్నామని వారు తెలిపారు. పేద ప్రజలు ఎక్కడ ఉన్న, అక్కడే రోటరీ క్లబ్ సేవలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాచలం, రామకృష్ణ, సత్రశాల ప్రసన్నకుమార్, సుదర్శన్ గుప్తా, మనోహర్ గుప్తా, కొండయ్య, పెద్దారెడ్డి, గర్రె రమేష్ బాబు, దాత కుటుంబం తరఫున వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నరేష్ వర్ధంతి జరిగే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

### – ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్యుఐ, ఆర్ఎస్యు, ఏపీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ నరేష్ 11వ వర్ధంతి సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాన్ని ఈ నెల 9వ తేదీ స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నిమాల నాగార్జున, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్, ఆర్ఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే హరి, ఏపీఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోట్లూరు బండి శివ తెలిపారు. ఈ సందర్భంగా రక్త శిబిరానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆశ క్లినిక్ అధినేత డాక్టర్ కుల్లాయప్ప ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి చెందిన నరేష్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో దాదాపు విద్యార్థి దశ నుంచి విద్యార్థుల సమస్యల కోసం పోరాడడం జరిగిందన్నారు. ప్రధానంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల సమస్యల కోసం అనేక ఉద్యమాలు చేసి అరెస్టులు కూడా కావడం జరిగింది అన్నారు. ఓవైపు చదువుకుంటూ మన వైపు విద్యార్థుల కోసం రాజీలేని అనేక ఉద్యమాలు చేస్తున్న క్రమంలో 2015 లో బైక్ ప్రమాదం ద్వారా మరణించారు అని తెలిపారు. కావున ఆయన 11వ వర్ధంతి సందర్భంగా ఆయన స్మరించుకుంటూ ఆయన ఆశలు కొనసాగించే విధంగా వచ్చిన ప్రయత్నంలో భాగంగానే రక్తదాన శిబిరాన్ని చేయడం ఉద్దేశం అని తెలిపారు. కావున విద్యార్థులు మిత్రులు శ్రేయోభిలాషులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనాథ్, బాలాజీ, సాయి చరణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ వార్డు మెంబర్ బీజేపీ తీర్థం..

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని కోర్రకోడు గ్రామపంచాయతీ పదవవార్డ్ మెంబర్ కాల రామాంజనేయులు ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు దామోదర్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చక్రిధర్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు రామాంజనేయులు, కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ రామాంజనేయులు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటిమి చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను ఆకర్షించి, భారతదేశానికి బిజెపి పార్టీని వెన్నెముక లాంటిదని భావించి భారతీయ జనతా పార్టీలో చేయడం జరిగిందని, బిజెపి పార్టీ గ్రామస్థాయి నుండి ప్రతిష్టపరచడానికి అహర్నిశలు కృషి చేస్తానని బిజెపి పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ముఖ్యముగా దళితులకు బిజెపి పార్టీ ఉన్నతమైన స్థానం కల్పిస్తుందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలు చేయడం జరిగిందని. రామాంజనేయులు విలేకరులకు తెలియజేశారు..



## ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరంనకు విశేష స్పందన

### – స్పందన హాస్పిటల్ అధినేతలు డా బషీర్, డాక్టర్ సోనియా



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయిబాబా గుడి వద్ద గల స్పందన హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత చిన్న పిల్లల వైద్య శిబిరమునకు విశేష స్పందన రావడం జరిగిందని హాస్పిటల్ అధినేతలు డా బషీర్, డా సోనియా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగిందని మొత్తం 64మంది చిన్న పిల్లలతో పాటు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని, వారికి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మొహమ్మద్ గౌస్ చేత వైద్య చికిత్సలను అందించి ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. చిన్న పిల్లలకు జలుబు, అన్ని రకముల జ్వరాలు దగ్గు, పచ్చకామెర్లు, బేదులు ప్రత్యేక వైద్య పరీక్షలు అందించి, పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆరోగ్యంపై అవగాహన కూడా కల్పించడం జరిగిందన్నారు. అవసరమైన చిన్న పిల్లలకు ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకొని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తామని తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరం పట్ల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది దిల్దార్, సిస్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.





# మల్లేశ్వరి స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**శివరాత్రి పండుగ మరుసటి రోజు వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తాం**

**ప్రారంభం రోజే భక్తులతో కిటకిటలాడిన మల్లేశ్వర స్వామి ఆలయం**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పురాతన దేవాలయం చోళ రాజుల కాలంలో నిర్మించబడ్డ మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఆలయ కమిటీ గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ప్రారంభం రోజే భక్తులతో మల్లేశ్వర ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం మల్లేశ్వర ఆలయంలో గంగపూజ నిర్వహించి ఆలయ ప్రాంగణమంతా ఓం నమశ్శివాయ శివపంచాక్షరి నామస్మరణంతో ఆలయ మారు మోగింది. ఈ బ్రహ్మోత్సవాలు శివరాత్రి పండుగ మరసటి దినం వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మల్లేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం రోజే భక్తిశ్రద్ధల కుంభమేళాల, భాజా భజంత్రీల, భజన కార్యక్రమాలు నిర్వహించి బ్రహ్మోత్సవాలను గ్రామ ప్రజలు ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రతిదినం స్వామివారి ఆలయంలో భజన భక్తి తదితర ఉపన్యాస కార్యక్రమాలు జరుగుతున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## సంఘటిత పోరాటంతోనే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం

**రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు సారథ్యంలో అనంతలో "మహా జన సభ" విజయవంతం**

**ఉమ్మడి అనంతపురం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక**

**అనంతపురం,మేజర్ న్యూస్ ఫిబ్రవరి 08:** ఆంధ్రప్రదేశ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్థాయి "మహా జన సభ" ఆదివారం స్థానిక కమిటీ హాల్‌లో అత్యంత వైభవంగా జరిగింది. రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు గారి అధ్యక్షతన మరియు పర్యవేక్షణలో జరిగిన ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఉద్యోగుల హక్కులు, సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై చర్చించడమే కాకుండా, జిల్లా శాఖను సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు ఈ సమావేశం ఒక వేదికగా నిలిచింది.

**ముఖ్య అతిథి సందేశం – దూసి భానుజీ రావు:**

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర చైర్మన్ దూసి భానుజీ రావు జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం ఆయన ఉద్యోగులను ఉద్దేశించి ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో మనమే ముందున్నామని గుర్తుచేశారు. "మన సమస్యలు పరిష్కారం కావాలన్నా, మన హక్కులు మనకు దక్కాలన్నా సంఘటిత పోరాటమే శరణ్యం," అని ఆయన పిలుపునిచ్చారు.
రాష్ట్రవ్యాప్తంగా జేఏసీని బలోపేతం చేస్తున్నామని, అనంతపురం జిల్లాలో కూడా బలమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, ఉద్యోగ భద్రత ) మరియు సమాన పనికి సమాన వేతనం వంటి న్యాయమైన డిమాండ్లను సాధించుకునే వరకు విశ్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు.



## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

**– పట్టణ చేనేత సంఘం అధ్యక్షులు గిర్రాజ రవి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మంగళగిరిలో ఈ నెల 22వ తేదీన జరుగు చేనేత గర్జన సభ ను జయప్రదం చేయాలని పట్టణ చేనేత సంఘం అధ్యక్షుడు గిర్రాజ రవి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 12గంటలకు ధర్మవరం పట్టణంలోని శమీ నారాయణ స్వామి దేవస్థానం నందు రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేనేత సమస్యలపై ప్రభుత్వానికి విన్నవించటానికి మన శక్తిని, ఐక్యతను చాటడానికి మంగళగిరి నందు ఈ నెల 22వ తేదీన చేనేత గర్జన సభ నిర్వహిస్తున్న సందర్భంగా మన సమస్యలను చర్చించుకోవటానికి రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర చేనేత నాయకులు హాజరవుతున్నారు అని తెలిపారు. సమావేశానికి ధర్మవరం పట్టణ చేనేత నాయకులు, కార్మికులు, చేనేత పరిశ్రమ కార్మికులు అలాగే జిల్లాలోని సోమందేపల్లి, ముదిరెడ్డిపల్లి చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.



## రెండు దశాబ్దాల తరువాత విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004- 2005 పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అప్పట్లో బోధన చేసిన ఉపాధ్యాయులకు ఘనంగా బ్యాండ్ మేలంతో స్వాగతం పలికారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు సురేష్ మాట్లాడుతూ 2005 సంవత్సర విద్యార్థులు గురుకుల పాఠశాల విద్యార్థులతో ఆటల పోటీలలో పోటీ పడుతూ మీరు తీసుకువచ్చిన టోపీలు జిల్లా స్థాయిలో పాఠశాల పేరు తీసుకువచ్చిన గణత మీదంటూ అదే విధంగా అప్పటి నుండి ఇప్పడి దాకా నాపేరు పరిగి సురేష్ గా మారిపోయింది అంటూ సంతోషం వ్యక్తం చేశారు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ కలివిడిగా పాఠశాలలో తిరుగుతూ చదువుకున్న పాఠశాల లో ఇరవై సంవత్సరాల తరువాత కలవడం ఎంతో సంతోషంగా ఉంది అంటూ హర్షం వ్యక్తం చేశారు అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాలకు తమ గుర్తుగా ముప్పై వేల రూపాయలు విలువగల ప్రొజెక్టర్ సౌండ్ సిస్టమ్ అందజేశారు పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులతో చెట్లను నటించారు పూర్వ విద్యార్థి అయినటువంటి ప్రొడ్యూసర్ కొల్లకుంట నాగరాజు ఆధ్వర్యంలో బోజన వసతి కల్పించారు అనంతరం ఉపాధ్యాయులకు శాలువ, పూల మాలలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్,లక్ష్మయ్య,కృప సత్యరాజ్,వహీదా ఖాన్,చందన శ్రీ, విజయకుమార్,నాగరాజు,సురేష్, రామాంజి,మాస్ నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.








# అనంతలో అట్టహాసంగా ఈటీవీ 30 వసంతాలు, ఈనాడు 50 వసంతాల వేడుకలు

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సారథ్యంలో ఘనంగా ఈటీవీ, ఈనాడు వార్షికోత్సవ వేడుకలు**

**వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని**





తెలుగు పాఠకులకు ఉదయాన్నే సమాచారం అందించే ఈనాడు దినపత్రిక నిత్యం ప్రతి ఇంట్లో కుటుంబ కథా సీరియల్స్, ఆటలు, వినోదాలతో పాటు ప్రపంచంలో జరిగే ప్రతి విషయం అందరికి అందించి అలరించే ఈటీవీ ఛానల్ వార్షికోత్సవ వేడుకలు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి సారథ్యంలో అనంతపురం పట్టణం జేఎన్ టీయూ యూనివర్సిటీ గ్రౌండ్ నందు ఘనంగా జరిగాయి.. ఈటీవీ ఛానల్ 30వ వార్షికోత్సవం, ఈనాడు దినపత్రిక 50 వసంతాల వేడుకలకు ముఖ్యఅతిథులుగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొనగా వీరిని ఈనాడు, ఈటీవీ బృంద సభ్యులు సాధరంగా ఆహ్వానించి కార్యక్రమాన్ని ప్రారంభించారు..కార్యక్రమంలో సినిగీతాలతో, కామెడీలతో అనంత ప్రజలను సంగీత విభావరిలో ఓలలాడించారు..అనంతరం ఈటీవీ, ఈనాడులో ఉత్తమ సేవలు అందించిన వారికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందజేశారు.









# హిందూపురంలో జెసిబి యజమానుల ర్యాలీ..



## ధరల పెంపు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో జెసిబి యజమానులు పెరిగిన డీజిల్, విడిభాగాలు, నిర్వహణ ఖర్చులు దృష్ట్యా తమ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించారు. సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సమావేశం నిర్వహించి అసోసియేషన్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.అనంతరం జెసిబి వాహనాలతో పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ర్యాలీ సూగూరు ఆంజనేయస్వామి దేవాలయం నుండి ప్రారంభమై వాల్మీకి సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్, ఎం.ఎఫ్ రోడ్, అంబేద్కర్ సర్కిల్, సద్భవన్ సర్కిల్, తెలుగు తల్లి విగ్రహం వరకు సాగింది.యజమానులు మాట్లాడుతూ, గతంలో గంటకు ?1,000 చొప్పున పనులు చేస్తున్నామని, ప్రస్తుతం ఖర్చుల పెరుగుదలతో కనీస పనికి ?3,000, గంటకు ?1,300 ధర నిర్ణయించామని తెలిపారు. కస్టమర్ల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో జెసిబి ఓనర్లు హనుమంత్ రెడ్డి, నేపాల్ నాగరాజ్, ఆనంద్ కుమార్,లోకేష్,ఆనంద్, వెంకటేష్, సడ్లపల్లి మల్లికార్జున, శివారెడ్డి, ప్రకాష్,సంతోష్ రెడ్డి, మనోహర్,దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐబిఎస్ఎస్ ఎస్కేయూ యువజన విభాగం కమిటీ ఎన్నిక..



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) శ్రీకృష్ణదేవరాయ విశ్వ విద్యాలయం యువజన విభాగం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఆదివారం ఏఐబిఎస్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఎస్కేయూ ఆవరణంలో సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐబిఎస్ఎస్ ఎస్కేయూ యువజన విభాగం గౌరవాధ్యక్షులుగా ఎం. దివాకర్ నాయక్, అధ్యక్షులుగా ఎం. ప్రవీణ్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఈ. శివ నాయక్, జాయింట్ సెక్రటరీలుగా వి.సరేష్ నాయక్, డి.రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా ఎం.ప్రభాకర్ నాయక్, స్పోర్ట్స్ సెక్రటరీగా వి.జయచంద్ర నాయక్, కో కన్వీనర్గా అంజి నాయక్, హాస్టల్ కన్వీనర్ ఎస్. మధుసూధన్ నాయక్, కో కన్వీనర్ గా బి.గౌతమ్ నాయక్, కల్చరల్ కన్వీనర్గా ఎం.చంద్రశేఖర్ నాయక్, కో కన్వీనర్ గా పి.అరవింద్ నాయక్, సోషల్ మీడియా కన్వీనర్ ఈ. అనిల్ కుమార్ నాయక్ తో పాటు ఈసి మెంబర్లు డి. విష్ణువర్ధన్ నాయక్, డి.రామ్చరణ్, ఎస్. చరణ్ నాయక్, ఎస్.త్రివిక్రమ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ.. తమపై ఎంతో నమ్మకంతో వదవులు కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. బంజారాల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

# ప్రభుత్వం విద్య పరిరక్షణకై పోరాటం..



**బైక్ ప్రయాణంలో హెల్మెట్ మనకు రక్షణ**
**హెల్మెంట్ దరిద్ధం సురక్షంగా ఇంటికి చేరుకుందాం..**
**ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పరమేష్**
**ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు నరేష్ 11 వ వర్ధంతి**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో బీసీ సంక్షేమ హాస్టల్లో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు నరేష్ 11వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు నరేష్ ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం సంక్షేమ హాస్టల్స్ లో కాస్మోటిక్ చార్జీలు పెంపు కోసం అదేవిధంగా హాస్టల్స్ లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కోసం జిల్లావ్యాప్తంగా రెండుసార్లు జీపు యాత్ర నిర్వహించి సమస్యలపై పోరాటం కొనసాగించారు. ప్రభుత్వ పాఠశాలలో జూనియర్ కళాశాల సమస్యలపై అనేక రూపాల్లో పోరాటాలు కొనసాగిస్తూ పోరాటంతో పాటు చదువుల్లో ముందుండే నరేష్ కృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఎం కామ్ చదువుతూనే ధర్మవరం పట్టణంలో మధ్యతరగతి కుటుంబంలో పుట్టినప్పటికీ విద్యార్థుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ చదువుల్లో ముందుండేవారు ఫిబ్రవరి 8వ తేదీ అనంతపురం టవర్ క్లాక్ వద్ద విద్యార్థి సమస్యలపై ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతపురం నగరం నుంచి యూనివర్సిటీ కు బైక్ పై వెళ్తున్న నరేష్ హెల్మెట్ లేకపోవడం వల్ల ప్రమాదం జరిగి మరణించారన్నారు. ప్రస్తుత సమాజంలో మనం చేసే ప్రయాణంలో బైక్ పై వెళ్తున్న ఎవరైనా హెల్మెట్ తప్పక ధరించాలి. మనం చేసే ప్రతి ప్రయాణం తర్వాత మన ఇంటి దగ్గర మన బంధువులు కుటుంబ సభ్యులు మన కోసం వేచి చూస్తూ ఉంటారు హెల్మెట్ ధరించి మన ప్రాణాలకు మనమే రక్షణ కల్పించుకోవాలన్నారు. అదేవిధంగా నరేష్ ప్రభుత్వ విద్యా పరిరక్షణ కోసం ఏ పోరాటమైతే కొనసాగించారు నరేష్ ఆశయాలను భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్తాం ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ, ఓం నాథ్, విజయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## సేవాలాల్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాం...

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** సేవాగర్లో నిర్వహిస్తున్న సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287 జయంతి ఉత్సవాలను సమిష్టిగా పని చేసి జయప్రదం చేద్దామని ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ చక్రి నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం జెఎన్టియు ఎదుట ఆవరణంలో సేవాలాల్ జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలు విజయవంతం కోసం ఆయా కమిటీ సభ్యులు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. ఇప్పటికే జిల్లా జాయింట్ కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించి సేవాలాల్ జయంతి ఉత్సవాలు జయప్రదం కోసం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏఐబిఎస్ఎస్ మూడు రోజుల పాటు భక్తులకు సౌకర్యార్థం ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.బాలాజీ నాయక్, డెగావత్ రవీంద్ర నాయక్, రాష్ట్ర కోశాధికారి శ్రీరాములు నాయక్, జిల్లా కోశాధికారి నారాయణనాయక్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శీనా నాయక్, ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాస నాయక్, డాక్టర్ భాస్కర్ నాయక్, యూత్ వింగ్ జిల్లా ప్రెసిడెంట్ ఆంజనేయులు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాములు నాయక్ జిల్లా కోఆర్డినేటర్ గోపాల్ నాయక్, ఉపాధ్యక్షులు తారాచంద్ర నాయక్, బాలాజీ నాయక్, తిరుపాల్ నాయక్, యూత్ వింగ్ ఎస్కెయూ గౌరవాధ్యక్షులు దివాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులు

**ఎన్.పి కుంట, మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు తావు లేకుండా వేలాది కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నా ఉన్నత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. చట్టపరంగా చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారులు ఉదాసీన వైఖరితో సామాజిక తనిఖీలు విలువ లేకుండా చేశారని గ్రామీణ ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు. పేద కూలీల కడుపు కొట్టి, చేయని పనులు చేసినట్లు వేసుకుని బోగస్ జాబ్ కార్డు, నకిలీ కూలీలను సృష్టించి లక్షల దోచుకున్న అక్ర మాల నుండి దిగ మింగుతున్నా సొమ్మును రికవరీ చేయకుండా కేవలం నోటీసులకే సరిపెట్టడం విమర్శలకు తావు తావిస్తుంది. గత ఏడాది డిసెంబర్ నెలలో ఎన్ పి కుంట మండలం లో జరిగిన సామాజిక తనికి చర్యలు తీసుకోవడంలో ప్రజావేదికలో 14 గ్రామ పంచాయతీలలో14 కోట్లకు పైగా పనులు చేయ కనే పనులు చేసినట్లు క్షేత్రస్థాయి సిబ్బందిపై విచారణ చేపట్టగానే సామాజిక బృందం చేతులెత్తేసింది. రికవరీకి ఆదేశించినా నేటికీ ఒక్క రూపాయి కూడా పైసా కూడా రికవరీ చేయకుండా అధికారులు అక్రమాలను ప్రోత్సహించేలా వ్యవహరించడం విమర్శలు ఉన్నాయి. వివరాల్లోకి వెళితే పనులు విచారించి కూలీలు వారి స్వగ్రామంలో ఉపాధికల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2005 లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ పథకం ప్రారంభించింది. కూలీల హక్కులను కల్పించింది పనులు పారదర్శకంగా జరగాలని ఎక్కడైనా అక్రమాలు జరిగితే వాటిని వెలికి తీసి నిధులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసు కొని ఎలా ఉద్దేశంతో ఏడాదికొకసారి సామాజిక తనిఖీ నిర్వహించాలని ప్రజావేదికలో అక్రమాలను బయటపెట్టాలని చట్టంలో పొందుపరిచారు. ఈ క్రమంలోనే నంబులపూలకుంట మండలం లో 2024, 25,26 సంవత్సరాలలో సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయి లోకి వెళ్లి తనిఖీలు నిర్వహించిన ప్రజా వేదికలో వెల్లడించాలి. అలా కాకుండా ఒక కార్యాలయంలో కూర్చొని పనులు తనిఖీ చేసినట్లు చేయని వారికి కూడా మంజూరు చేసిన చూసి చూడనట్లు వ్యవహరించారని ఉపాధి కూలీలు ఆరోపణలున్నాయి. గత డిసెంబర్ లో జరిగిన సామాజిక తనిఖీ బృందం క్షేత్ర సిబ్బంది తో కుమ్మక్కై పనిచేయని జాబ్ కార్డులకు కూడా లేని బోగస్ కూలీల సృష్టించి మాస్టర్లు వేసి చేయరాని పనులను చేసినట్లు రికార్డ్ చేసి అడిగే వారు లేనట్లు కోట్ల రూపాయలను ఆపన్నంగా దోచేశారు. ఎక్కడో కర్ణాటక రాష్ట్రంలో ఉంటున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు ఫైనాన్స్ ఇయర్లో వయోవృద్ధులు కూడా పనులు చేసినట్లు రికార్డులు సృష్టించిన బాధ్యు లపై చర్యలు తీసుకోవడం విఫలమయ్యారని నిజమైన ఉపాధి కూలీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. దిగ మింగి న సొమ్మును అక్రమార్కులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు లేకపోవడం లక్ష రూపాయలు ఖర్చుపెట్టి సామాజిక తనిఖీ చేపట్టడం ఎందుకు అన్న ప్రశ్న తెలుస్తుంది. దోచేసిన సొమ్మును రికవరీ భయం ఎక్కడఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు జిల్లా కలెక్టర్ ఈ విషయమై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.